



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

బుధవారం 03 సెప్టెంబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08




# కష్టించిన వారికే పదవులు!

పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి

సెప్టెంబర్ నెలాఖరుకు అన్నిస్థాయిల్లో కమిటీలు పూర్తిచేస్తాం

జగన్‌ని కలవడానికి ఇప్పుడు కూడా విఐపి పాస్ కావాలంట!

అహంకారంతో కాదు... ప్రేమతో ప్రజల మనసులను గెలవాలి

కమలాపురం ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత లోకేష్

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

పార్టీ కోసం కష్టించిన వారికే పదవులు దక్కుతాయని, సెప్టెంబర్ చివరినాటికి పార్టీలోని అన్నిస్థాయిల్లో కమిటీలను పూర్తిచేసి, అక్టోబర్ నుంచి పార్టీ బలోపేతంపైనే దృష్టిసారిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ అన్నారు. కమలాపురం నియోజకవర్గం బుగ్గలేటిపల్లెలో కమలాపురం నియోజకవర్గ ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ...బాదుడే, బాదుడు, బాబు ష్యూరిటీ –భవిష్యత్తుకు గ్యారంటీ మిగతా 2పేజీలో





## సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

**చింతకొమ్మదిన్నె. మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కడప జిల్లాలోని చింత కొమ్మదిన్నె గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ స్మార్ట్ కిచెన్‌ను రాష్ట్ర విద్యా మరియు ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్మార్ట్ కిచెన్ సదుపాయాలను పరిశీలించారు. జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం క్రింద భోజన తయారీ, పంపిణీ, పర్యవేక్షణ పద్ధతులపై మంత్రికి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వివరించారు. ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ..మిగతా 2వపేజీలో

## మంత్రి చేతుల మీదుగా డిగ్రీ కళాశాల ప్రారంభం

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** పెండ్లిమర్రి మండలం చెర్లోపల్లి పంచాయతీలో నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభోత్సవ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ఐటి, విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల భవనాన్ని అధికారులు, కళాశాల సిబ్బందితో కలిసి సునిశితంగా పరిశీలించి, వారితో కాసేపు ముచ్చటించారు. ఆయన వెంట స్థానిక శాసనసభ్యులు శ్రీకృష్ణ చైతన్య రెడ్డి, చెర్లోపల్లి పంచాయతీ ప్రథమ పౌరుడు ఎస్.పి.జి.ఆర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, మిగతా 2పేజీలో

## దేశానికే ఆదర్శంగా.. కొప్పర్తి!

టెక్నోడోమ్, టెక్సానా యూనిట్ లను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

రూ.31.50 కోట్ల వ్యయంతో ఎగ్జిక్యూటివ్ సెంటర్ బిల్డింగ్..

టెక్నోడోమ్ రూ.121 కోట్ల పెట్టుబడి

రూ.50 కోట్ల పెట్టుబడితో టెక్సానా..

వార్త మెయిన్‌లో

## తండ్రి సమాధికి నివాళులర్పించిన వైఎస్ జగన్

కుటుంబ సభ్యులతో ప్రత్యేక ప్రార్థనలు

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజ శేఖర్ రెడ్డి సమాధికి, మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నివాళులర్పించారు. మంగళవారం ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్దకు తల్లి విజయమ్మ, సతిమణి భారతీ, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నమస్కరించుకున్నారు. వైఎస్ఆర్ మిగతా 2పేజీలో



## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్ఆర్

వైఎస్ఆర్‌కి నివాళులర్పించిన తనయ వైఎస్ షర్మిలారెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవితం అద్భుతమైందని, ఆయన మరణించి 16 ఏళ్లు గడుస్తున్నా మిగతా 2పేజీలో

## అంబకపల్లి గంగమ్మకుంటకు జల హారతులు

వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ అవినాష్ రెడ్డి



8లో

# తండ్రి సమాధికి నివాళులర్పించిన వైఎస్ జగన్

(మొదటి పేజీ తరువాయి)



ఘాట్ ప్రాంగణమంతా జోహార్ వైఎస్ఆర్ అంటూ మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ డీసిఎంలు అం జాద్ బాషా, నారాయణ స్వామి, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రఘు రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్ఆర్

(మొదటి పేజీ తరువాయి)



నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయి నేతగా నిలిచారని ఏపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి అన్నారు. మంగళవారం ఇడుపులపాయ ఘాట్ వద్ద కుటుంబసభ్యులతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆ దేవుడు వైఎస్ఆర్ ని గొప్పగా వాడుకున్నారని, ఇప్పటికీ ఆయన అభిమానులు దేవుడి పటాల పక్కన వైఎస్ఆర్ ఫోటో పెట్టి పూజిస్తున్నారని చెప్పారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి గొప్ప పథకాలు వైఎస్ఆర్ గుండెల్లోంచి పుట్టినవే అన్నారు. ఈ పథకాలతో లబ్దిపొందని తెలుగు గడపే లేదన్నారు. వైఎస్ఆర్ని గుండెల్లో పెట్టుకుని పూజించే ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన చనిపోయాక ఆ బాధను జీర్ణించుకోలేక గుండె పగిలి 700 మంది చనిపోయారన్నారు. ఈ సందర్భంగా వారికి కూడా మనసారా నివాళులు అర్పిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి, పులివెందుల నియోజకవర్గ ఇంచార్జీ ధృవకుమార్ రెడ్డి, ఇతరత్రా నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలు మరువలేనివి

**ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఏకైక నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి**

**పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి**



**పులివెందుల, మేజర్న్యూస్ :** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు మరువలేని అని అందుకే ఆయన ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హల్ గంగాధర్ రెడ్డి అన్నారు. ముందుగా పులివెందుల వైయస్సార్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం వద్ద ఉన్న దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్,హల్ గంగాధర్ రెడ్డిలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు వైయస్సార్ యూత్నాయకులు పాల్గొన్నారు.

# కష్టించిన వారికే పదవులు!

(మొదటి పేజీ తరువాయి)

వంటి 10 కార్యక్రమాలను గత అయిదేళ్లలో సమర్థవంతంగా నిర్వహించడం వల్లే 2024లో ఘనవిజయం సాధించాం. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన వారికి గుర్తించి పదవులు ఇస్తాం, అన్నిస్థాయిల్లో నాయకులు నిత్యం ప్రజల్లో ఉండాలి, ప్రజలచుట్టూ మనం తిరిగితే పార్టీ మీ చుట్టూ తిరుగుతుంది. ఎవరి సిఫారసుల వల్ల పదవులు రావు, పనితీరు మాత్రమే ప్రాతిపదికగా మాత్రమే గుర్తింపు ఇస్తామని ఎన్నికలకు ముందు పార్టీ ఇచ్చి దాదాపు 10 కార్యక్రమాలు, తర్వాత పార్టీ సభ్యత్వం, సుపరిపాలన తొలి అడుగు, ఇతర కార్యక్రమాలను బాగా అమలుచేసిన వారిని గుర్తిస్తాం. పార్టీ పదవులను కూడా క్రియాశీలకంగా పార్టీకి పనిచేసిన వారికే ఇచ్చాం. ఏస్థాయిలో పనిచేశారో పరిశీలించాకే పదవులు ఇచ్చాం. ఈ ప్రక్రియ అంతటినీ చంద్రబాబు పర్యవేక్షిస్తున్నారు. పాదయాత్ర తర్వాత మొదటిసారిగా నియోజకవర్గానికి వచ్చా. అధ్యక్షులవారు, నేను ఎక్కడ టూర్కి వెళ్లినా ముందుగా అక్కడ కార్యకర్తలను కలుస్తున్నాం. కష్టపడినవాడికి, ఫోటోలు దిగేవారికి వ్యత్యాసం చూపాలని గతంలో కేడర్ కోరారు. టెక్నాలజీని ఉపయోగించి కష్టపడిన వారిని గుర్తిస్తానని ఆనాడు చెప్పాను. ఆ మేరకే కష్టపడిన వారిని గుర్తించి పదవులు ఇస్తున్నాం, కష్టాన్ని, పనిని నమ్ముకుంటే మిమ్మల్ని వెదుక్కుంటూ మేం వస్తాం. అహంకారంతోకాదు, ప్రేమ, ఆప్యాయతలతో మనం ప్రజల మనసులను గెలవాలి. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే వ్యవహరించాలి. అహంకారం లేకుండా బాధ్యతగా మెలగాలి. గత ఎన్నికల్లో ఎన్నడూ లేనివిధంగా కడప, కర్నూలు జిల్లాలో అత్యధిక సీట్లు సాధించాం. ఓర్పు, సహనంతో రాజకీయం చేయడం వల్లే ఇది సాధ్యమైంది. అందుకే ఈరోజు మన పార్టీ నిలబడింది. వైసిపి వారు అధికారంలో ఉన్నపుడు అహంకారంతో విర్రవీగడంతో 151 సీట్లు 11 అయ్యాయి. బాబు గారిని అరెస్టు చేసినపుడు ఒక మహిళా మంత్రి స్వీట్లు పంచి, టపాసులు కాల్చారు. ఇప్పుడు కూడా జగన్ ను కలవడానికి వైసిపి కార్యకర్తలు విఐపి పాస్ తీసుకొని వెళ్లాలి, ఇప్పటికీ ఆయన కార్యకర్తలను విస్మరిస్తున్నారు, ఒక కార్యకర్తను కారు కింద తొక్కించి చంపేశారు. మనం ప్రతిపక్షంలో ఉన్నపుడు పార్టీ కేడర్ ను ఇబ్బంది పెట్టిన వారెవరినీ వదలం. రెడ్ బుక్ తన పని తాను చేసుకుపోతుంది. ఈ విషయంలో మేము చాలా క్లారిటీతో ఉన్నాం.

**తప్పుడు కేసుల నుంచి విముక్తి కల్పిస్తాం**



2019-24మధ్య తప్పుడు కేసులు ఎదుర్కొన్న కార్యకర్తలకు విముక్తి కల్పిస్తాం. ఎస్పీ, డిఐజితో మంత్రి, ఎమ్మెల్యే మాట్లాడతారు. రూ.120కోట్లు తప్ప ఉపాధి హామీ బిల్లులన్నీ ఇచ్చేశాం, పెండింగ్ లో ఉన్న మిగిలిన ఉపాధి హామీ బిల్లులు చెల్లిస్తాం. మార్చిలోగా నీరు-చెట్టు, ఉపాధి హామీ బిల్లులన్నీ చెల్లిస్తాం. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో సమస్యలపై చర్చించి నాయకులు ఎక్కడికక్కడే పరిష్కరించాలి. ప్రభుత్వ పథకాల అమలులో పలు సమస్యలను కొందరు నా దృష్టికి తెచ్చారు, అవన్నీ పరిష్కరిస్తాం. సూపర్ సిక్స్ లో ప్రధాన హామీలన్నీ దాదాపు పూర్తిచేశాం, ఆర్థికంగా ఇబ్బందులున్నందున ఒకటి,రెండు పెండింగ్ లో ఉన్నాయి, పాదయాత్రలో ఇచ్చిన హామీలు కూడా పూర్తిచేస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండి, రెండింటినీ బ్యాలెన్స్ గా ముందుకు తీసుకెళతాం. నేను ప్రతి పొలిట్ బ్యూరో సమావేశంలో కేడర్ తరపున పోరాడుతున్నా. నమ్ముకున్న దాని కోసం పోరాడుతున్నా, అధినేత వద్ద అందరికన్నా నేనే ఎక్కువ తిట్లు తింటున్నా. సమస్యలను నాలుగుగోడల మధ్య చర్చించుకొని నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడాలి. 2029 ఎన్నికల్లో చరిత్ర తిరగరాయాలి. మేము తీసుకునే 10నిర్ణయాల్లో 3 తప్పు అవుతాయి, వాటిని సరిదిద్దుకుంటామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కడప పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు ఆర్. శ్రీనివాసరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ప్రారంభించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా వంటకాలను, పంపిణీని రియల్ టైమ్లో పర్యవేక్షించే విధానం మంత్రి లోకేష్ను ఆకట్టుకుంది.

**స్మార్ట్ కిచెన్ పై మంత్రి ప్రశంసలు**

స్మార్ట్ కిచెన్ ద్వారా వండిన భోజనాన్ని స్వయంగా రుచి చూసిన నారా లోకేష్, "భోజనం బ్రహ్మాండంగా ఉంది" అంటూ అభినందనలు తెలియజేశారు. ఈ కొత్త విధానం ద్వారా నాణ్యతతో కూడిన, పౌష్టికమైన భోజనం విద్యార్థులకు అందించగలమని అన్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.12.54 కోట్ల వ్యయంతో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 33 స్మార్ట్ కిచెన్ షెడ్ల నిర్మాణం చేపట్టబడి అవుతుందన్నారు. ఈ పథకానికి భూమి పూజను కూడా నిర్వహించారు.

**ఆధునిక వసతులతో మధ్యాహ్న భోజనం పంపిణీ**

చింతకొమ్మదిన్నె సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ద్వారా 33 పాఠశాలలకు 1312 మంది విద్యార్థులకు భోజనం పంపిణీ చేయనున్నారు. మూడు వాహనాల ద్వారా మూడు రూట్లలో భోజనం తరలింపు జరుగుతుందని అధికారులు తెలిపారు. వీటిని మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన మంత్రి , విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వ దృష్టిని వివరించారు. విద్యార్థుల అభిప్రాయాలను సేకరించి వారికి నూతన పాఠశాల మౌలిక వసతులపై సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఎస్.



సవిత, కడప ఎస్.పి. ఈ.జీ. అశోక్ కుమార్,తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహా రెడ్డి, కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ఎంఎల్సీ రాంగోపాల్ రెడ్డి, జెసి అదితి సింగ్, మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే, విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్, డీఈఓ షంషుద్దీన్, పంచాయతీరాజ్ ఎస్ఈ మద్దెన్న, కడప ఆర్డీవో జాన్ ఎర్విన్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, మిడ్డే మీల్ కోఆర్డినేటర్, మండల విద్యాధికారి రామాదేవి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

(మొదటి పేజీ తరువాయి)

ఎస్పీ అశోక్ కుమార్, ఇంచార్జ్ మంత్రి సవిత, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా. నరసింహారెడ్డి, భూపేష్ రెడ్డి, తదితర మండల స్థాయి నాయకులు, పెండ్లిమర్రి తాసిల్దార్ అనురాధ, మండల అభివృద్ధి అధికారి జగన్మోహన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఐ ఎన్ ఎల్ చంద్రశేఖర్,, పాల్గొన్నారు. అలాగే స్థానిక సీఐ చల్లని దొర,, ఎస్సై మధుసూదన్ రెడ్డిలు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవడం జరిగింది.



# రాజసానికి రారాజు రాజశేఖరుడు

## రాష్ట్రానికి ఆయన సేవలు అజరామరం.. వైసీపీ మండల కన్వీనర్ మాచవరం రమణారెడ్డి

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన పెండ్లిమర్రిలో దివంగత నేత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మండల వైసీపీ అధ్యక్షుడు మాచవరం రమణారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ మండల అధ్యక్షుడు మాచవరం రమణారెడ్డి వై.యస్. విగ్రహానికి పూలమాల వేసి జోహార్ వైయస్ఆర్ అంటూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది హృదయాలను దుఃఖ సాగరం లో ముంచి ఇదే రోజు దుర్మరణం పాలైన తెలుగు వారి మహా నాయకుడు దివంగత వై యస్ రాజశేఖర రెడ్డి అని అప్రతిహతం గా సాగుతున్న అరాచక పాలన నుండి తన అకుంఠిత దీక్ష తో, కష్టంతో తెలుగు జాతికి విముక్తి ప్రసాదించిన దాత దివంగత వై. యస్. రాజశేఖర రెడ్డి. నమ్మిన వారికి కొంగు బంగారంలా, ఒక మేరు పర్వతం లా అండగా, ఉండేవారు. తనంటే నచ్చని వారు కూడా తన వాకిలి ముంగటికి వచ్చి సహాయం అడిగితే కాదనకుండా సహాయం చేసిన వ్యక్తి వైయస్ఆర్. శత్రువు ను కూడా సహృదయం తో ఆదుకొని ప్రేమించిన వ్యక్తి వైయస్ఆర్. ప్రాంతీయ భావాలూ తాకని నాయకుడిగా అటు చిత్తూర్ నుండి ఇటు శ్రీకాకుళం వరకు, శ్రీకాకుళం నుండి ఆదిలాబాద్ వరకు అనేక మంది ప్రజలను అనుచరగణాన్ని తన సమ్మోహన శక్తితో సంపాదించుకున్న వ్యక్తి



వైయస్ఆర్.ఆయన హయం లో ఒక వెలుగు వెలిగిన అనేకమంది, ఆయన పోయిన తరువాత నేటికీ ఒక మార్గదర్శి, తమను నడిపించే యోధుడు లేక, ముఖ్యం గా తెలంగాణ లో ఎంతో మంది రాజకీయ భవితవ్యం గాల్లో దీపం లా తయారయిన విషయం జగద్విదితమే. రైతులను,శ్రామికులను, విద్యార్థులను, ఇలా ఎన్నో రంగాల వారిని ఆదుకున్న వైయస్ఆర్, ఆరోగ్యశ్రీ ద్వారా ఎంతో మందికి ప్రాణ దానం చేసిన వ్యక్తి వైయస్ఆర్. తెలుగు రాష్ట్రాలు సుభిక్షం గా ఉండాలి అని జలయజ్ఞం ద్వారా ఒక యాగాన్నిపూర్తి చేసే లోపే ఆయన కనుమరుగవ్వడం విషాదకరమని పేర్కొన్నారు.

## హనుమద్ వాహనంపై శ్రీ రంగనాథుడు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల శ్రీ రంగనాథ స్వామి వారి నూలు పూజ ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారు హనుమద్ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు .శ్రీదేవి భూదేవి సమేత అయిన శ్రీ రంగనాథ స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లె కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు నాగఫణి, రాజ సింహాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారి మూలవిరాట్కు అభిషేకాలు, పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి ,ఈవో కొట్టే వెంకటరమణ ,ఆలయ ధర్మకర్తలు, భక్తులు, ఉభయదారులు పాల్గొన్నారు.

## ముద్దనూరులో ఘనంగా
# వైఎస్సార్ వర్ధంతి వేడుకలు




**ముద్దనూరు మేజర్‌న్యూస్:** ముద్దనూరు పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు, వేసి నివాళులు అర్పించడం జరిగింది. ముద్దనూరు మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ముద్దనూరు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ దివంగత, నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మనసున్న మహారాజు అని, పేద ప్రజల ఆశాజ్యోతి అని, రైతు బాంధవుడు అని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ ను సన్మానించిన బ్రహ్మ కుమారీలు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కడపలో బ్రహ్మ కుమారీలు మర్యాద పూర్వకంగా కలిశారు.కడప ఓం శాంతి నగర్ లోని సేవా కేంద్రం జిల్లా సమన్వయ కర్త రాజయోగిని బ్రహ్మ కుమారి గీతా దీదీ ఆధ్వర్యంలో శాలువతో సత్కరించి, ఈశ్వరీయ కానుకను అందజేశారు. ప్రజలకు సుపరిపాలన అందించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదించారు.మంత్రిని కలిసిన వారిలో బ్రహ్మకుమారి ప్రదీప, బ్రహ్మకుమారి కావ్య అక్కయ్యలు, మీడియా ఇన్చార్జి శ్రీనివాస రావులు ఉన్నారు

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో వెంకటరమణయ్య



ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో వెంకట రమణయ్య సందర్శించారు. మంగళవారము మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థుల హాజరు మొదలగు విషయాలను అడిగి తెలుసుకున్నారు.

## ప్రజల హృదయాలలో జీవించే వున్న
# దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణించి 16 సంవత్సరాలు అవుతున్నా నేటికీ ప్రజల గుండెల్లో జీవించే వున్నారని మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు తెలిపారు. మంగళవారం వైఎస్ఆర్ 16 వర్ధంతి సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని వైయస్సార్ విగ్రహానికి వైసీపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ వంటి కార్యక్రమాలతో పేదల గుండెల్లో చిరస్మరణీయుడిగా వైఎస్ఆర్ నిలిచి వున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఆయన పాలన సువర్ణాక్షరాలతో లిఖించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి, ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు సానబోయిన శేఖర్ యాదవ్, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, మాజీ ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ రాజారాం రెడ్డి, ప్రొద్దుటూరు పార్టీ మండల ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు మహిళా నాయకురాల్లు. నాయకులు. వైఎస్ఆర్సిపి పార్టీ వివిధ పదవులు పొందిన వారు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇరువురు అంధులకు జీవితాన్ని ప్రసాదించవచ్చు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నేత్రదానంతో ఇరువురు అంధులకు జీవితాన్ని ప్రసాదించవచ్చని జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ మాధవి లత తెలిపారు. మంగళవారం 40వ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా శ్రీనివాస నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం ఆప్తాల్మిక్ అధికారి కె జె రఘు రామిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు ఆదేశానుసారం నేత్రదాన అవగాహన కార్యక్రమం పట్టణంలోని 6 ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది దాదాపు 100 మందికి అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ మాధవి లత నేత్ర దానం అవశ్యకత గురించి మాట్లాడుతూ కుల, మత వర్గ, లింగ, వయో బేదం లేకుండా ఎవరైనా నేత్ర దానం చేయవచ్చున్నారు. నల్లగుడ్డు అంధత్వం, దెబ్బలు తగిలినప్పుడు, గాయాలు అయినప్పుడు, రసాయనాలు కంట్లో పడినా, వంశంపారంపర్యంగా, ఆపరేషన్ తరువాత వచ్చే కొన్ని ఇన్ఫెక్షన్ ద్వారా, అంటువ్యాధులు ద్వారా నల్లగుడ్డు దెబ్బతిని చూపు కోల్పోయే పరిస్థితి వస్తుందన్నారు. అలాగే ఎయిడ్స్ వ్యాధి ఉన్నవారు, కొన్నిరకాల కేన్సర్ వ్యాధితో బాధపడే వారు, హెపటైటిస్ బి మరియు సి తో బాధపడుతున్న వారు, రేబిస్ వ్యాది ఉన్నవారు, నల్లగుడ్డు సరిగా లేని వారి కళ్లు నేత్ర దానానికి పనికిరారని వివరించారు. నేత్రదానం చేసేవారి బంధువులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మాట్లాడుతూ ఒక మనిషి చనిపోయిన 4 నుండి 6 గంటల లోపల మాత్రమే నేత్రదానం చేయాలని, నేత్రదానం చేసేవరకు ఫ్యాన్ గాలి సోకకుండా ఫ్యాన్ లు ఆఫ్ చేయాలని, తడిదూదిని కంటి మీద ఉంచాలని, తలక్రింద ఎత్తుగా దిండు ఉంచినట్లు అయితే టిష్యూ దెబ్బతిన కుండా ఉంటుందని తెలిపారు. 10 యంయల్ బ్లడ్ కూడా దేహం నుండి మ్యాచింగ్ కోసం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విధంగా ప్రతి ఒక్కరూ నేత్ర దానం చేయాలని కోరారు. ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీత మాట్లాడుతూ మనమందరం మరణించిన తరువాత మన కళ్లను వృదా చేసే బదులు నేత్ర దానం చేస్తే ఎంతో మంది కి పూర్తి చూపులేని వారికి చూపు ఇచ్చిన వాళ్ల ము అవుతామని, ఒకరు నేత్ర దానం చేస్తే ఇద్దరికి చూపు వస్తుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ నేత్ర దానం మీద ప్రతీరోజు అవగాహన కల్పిస్తూ దాతలు




ను తయారు చేసే బాధ్యత ప్రతి ఒక్క వైద్య సిబ్బంది కి ఉందని తెలిపారు. రఘు రామిరెడ్డి మాట్లాడుతూ దేశంలో దాదాపు 10 లక్షల మంది నల్ల గుడ్డు అంధత్వం తో బాధపడుతున్నారని, ప్రతి సంవత్సరం కూడా వీరి సంఖ్య వేలల్లో పెరుగుతున్న కారణంగా మన దేశం మరియు రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 25 నుండి సెప్టెంబరు 8 వరకు దేశవ్యాప్తంగా ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే కార్యక్రమంలో హజరు అయిన 100 మంది తో రఘురామిరెడ్డి నేత్ర దాన ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి రాజీవ్ సర్కిల్ వరకు నేత్రదాన నినాదాలతో ర్యాలీ నిర్వహించి సర్కిల్ లో మానవ హారము ద్వారా ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించారు. ఈ ర్యాలీ ని చూసి వీరారెడ్డి, సంజీవరెడ్డి స్వచ్ఛందం గా ఎన్జీవో హెూం కు వచ్చి అంగీకార పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ మోహన్ కాంత్, డాక్టర్ మధు కుమార్, కడప దడి బి సి ఎస్ ఆఫీసు నుండి వచ్చిన ఆప్తాల్మిక్ ఆఫీసర్ రవికుమార్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, శోభ, ఆప్తల్మిక్ అధికారి తేజ, సూపర్వైజర్స్, ఏ యన్ యం మరియు ఆశలు పాల్గొన్నారు.

# మొండి బకాయి పన్ను దారులకు రెడ్ నోటీసులు

**పన్ను ఎగవేత దారులు పన్నులు చెల్లించుకుంటే వారిపై చర్యలు తప్పవు**
**బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి**



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో నివాసాలు ఏర్పరచుకొని దీర్ఘకాలంగా పన్నులు చెల్లించకుండా ఉన్న పన్ను బకాయిదారులకు రెడ్ నోటీసులు జారీచేస్తున్నామని కమీషనర్ నరసింహారెడ్డి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు కొంతమంది మున్సిపాలిటీకి కట్టవలసిన పనులు దీర్ఘకాలంగా చెల్లించకుండా ఉన్నవారిని గుర్తించి వారి వద్ద నుంచి మున్సిపాలిటీకి రావలసి వివిధ రకాల పన్నులు బకాయిలు వారివద్ద తప్పని సరిగా పన్నులు వసూలు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. పన్నులు అన్నీ సచివాలయాలలో పురపాలక కార్యాలయం నందు చెల్లించవచ్చుఅని అదేవిధంగా పురమిత్ర, పుర సేవా యాప్ ద్వారా లేక ఆన్ లైన్ ద్వారా కూడా చెల్లించవచ్చునని ఆయన తెలిపారు. పన్ను బకాయి దారులందరూ సకాలంలో పన్నులు చెల్లించి బద్వేల్ మున్సిపాలిటీఅభివృద్ధి చెందాలంటే పన్నుల బకాయి దారులు వెంటనే చెల్లించి సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కమీషనర్ తో పాటు రెవెన్యూ ఆఫీసర్ గంగిరెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్‌లు రఘునాథ్ రెడ్డి,షఫీ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంగా ఎన్నికలు జరిపే ధైర్యం టిడిపికి లేదు

**పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని టిడిపి దౌర్జన్యం**
**రానున్నవి మంచి రోజులే టిడిపికి బుద్ధి చెబుదాం**
**చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలతో ప్రజలకు మోసం**
**రోడ్డు షోలో అడుగడుగునా జననేత జగనన్నకు ఘన స్వాగతం**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ప్రజాస్వామ్యంగా ఎన్నికలు జరిపే ధైర్యం టిడిపికి లేదని ప్రజలకు ఓట్లు వేసే అవకాశం కూడా ఇవ్వలేదని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండు రోజుల పర్యటనలో భాగంగా నల్లపురెడ్డి పల్లె గ్రామంలో రోడ్డు షో కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులుపోలీసులను అడ్డు పెట్టుకుని దౌర్జన్యం చేశారన్నారు. పక్క ఊర్ల నుండి రౌడీలను రాత్రికి రాత్రికి దింపి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి , మంచి రోజులు వస్తాయి టిడిపి పార్టీని పాతాళములకు తొక్కేద్దామని ఆయన అన్నారు.రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్న పట్టించుకోని కూటమి ప్రభుత్వమన్నారు.సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను మోసం చేశారన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా సంతోషంగా లేరన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ఎక్కడ చూడలేదన్నారు. చేతనైతే రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రతి ఒక కార్యకర్త సైనికుల పనిచేసే రోజులు ఆసన్నమవుతున్నాయని ఆయన అన్నారు. ఇకమీదట ప్రతి ఒక కార్యకర్త సైనికుల పనిచేయాలని, ఎవరు అధైర్యపడవద్దని అండగా మేముంటామన్నారు. చంద్రబాబు నాయుడు పని అయిపోయిందని చంద్రబాబు నాయుడుని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. అక్కడికి వచ్చిన ప్రజలతో ఆయన మమేకమై వారిని ఆప్యాయంగా చిరునవ్వుతో పలకరించారు. మరి కొంతమంది జగన్మోహన్ రెడ్డితో ఫోటో తీసుకునేందుకు ఎగబడ్డారు. అంతకు ముందుగా గ్రామ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో దేవుడు వైయస్సార్

**ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి**



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నందుదివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. అలాగే రంగసముద్రం పంచాయతీలోని వైఎస్ఆర్ స్మృతి వనంలో ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ, 108, 104 వంటి ఆరోగ్య పథకాలు, పేదలకు ఇళ్లు, ఉచిత విద్యుత్, రుణ మాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి సంక్షేమ పథకాలు ఆయన పాలనలోనే అమలయ్యాయి. ఆయన తీసుకొచ్చిన నీటి ప్రాజెక్టులతో రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి అవకాశాలు మెరుగయ్యాయి. రైతును రాజుగా మలిచిన మహానేత నేత వైఎస్ ఆర్ అని కొనియాడారు. ఆయన పేదల గుండెల్లో దేవుడిగా నిలిచారన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవకు భూములు తీసుకున్నారు నీళ్లు ఎగ్గోట్టారు

**గ్రీన్ ఫీల్డ్ హైవేకు భూములు కోల్పోయిన రైతుల ఆవేదన**



**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు మండలం సోమాపురం గ్రామం మీద గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే రోడ్డు పోవుచున్నది.ఆ రోడ్డుకు కొందరు రైతుల కొంత భూమి కోల్పోగా మిగిలి ఉన్న 7ఎకరములు ఉన్నదని దానికి నీటి పారుదల సౌకర్యం కల్పించాలని నేషనల్ హైవే వారికీ రైతులు అర్జీ విన్నవించు కోగా నేషనల్ హైవే వారు నెల రోజుల క్రిందట పైపులు వేయడం జరిగిందని ఆ నీటి ద్వారా అక్కడ ఉన్న పొలంలో వరి నార్లు వేసుకున్నామని కానీ మంగళ వారం ఉన్నఫలంగా ప్రాజెక్టు మేనేజర్ సింహాచలం, సైట్ ఇంజనీర్ సాయిరెడ్డి లను రైతులు అంకిరెడ్డి పల్లె రామచంద్రారెడ్డి, అంకిరెడ్డి పల్లె పెద్ద కొండారెడ్డి, అంకిరెడ్డిపల్లి చిన్న కొండారెడ్డి, అంకిరెడ్డిపల్లి భాస్కర్ రెడ్డి, అంకిరెడ్డిపల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, మరియు మహిళా రైతులు అక్కడ ఉన్న సైట్ ఇంజనీర్ సాయి రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ సింహాచలం లకు ఎంత మొరపెట్టుకున్న వినకుండా పోలీసుల సహాయముతో జేసీబీ లు తీసుకొని వచ్చి పైపులు తీసివేయడం జరిగిందని వాపోయారు. ఇంతకు మునుపు అనేకసార్లు కలెక్టర్ వారికి, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ అశోక్ కుమార్ రెడ్డి కి పైపులు పీక వద్దని రాతపూర్వకంగా అర్జీలు సమర్పించి విన్నవించుకున్న ఫలితం లేకపోయిందని విలేకరుల సమక్షంలో విన్నవించుకున్నారు. వేసుకున్న వరి పైర్లు ఎండిపోకుండా ఉండటం కోసం కనీసం మూడు నెలలైనా గడు కావాలని ఎంత ప్రాధేయపడిన ప్రాజెక్టు డైరెక్టర్ సైట్ ఇంజనీర్లు వినలేదన్నారు. కాబట్టి పై అధికారులు మా మీద దయవుంచి మా పొలం వెండి పోకుండా ఉండాలంటే అక్కడ నీటి సౌకర్యం కల్పించాలని పత్రికా ములకంగా కలెక్టర్ వారిని, నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ అశోక్ కుమార్ రెడ్డి ను వేడుకున్నారు.

# అర్ధాంతరంగా ఆగిపోయిన రోడ్ల పనులకు నిధులు కేటాయించండి

**టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి - మంత్రి లోకేష్ బాబుకు విన్నపం**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** అర్ధాంతరంగా ఆగిపోయిన వేంపల్లె పట్టణంలోనీ ప్రధాన రోడ్ల పనులకు నిధులు కేటాయించాలని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్టి, మంత్రి లోకేష్ బాబుకు విన్నవించారు. మంగళవారం జిల్లా పర్యటన సందర్భంగా విచ్చేసిన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వేంపల్లెలో నెలకొన్న వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉన్న కారణంగా దుమ్ము, ధూళితో ప్రజలు రోగాన బారిన పడుతున్నారని తెలిపారు. అలాగే వర్షాలు కురిసినప్పుడు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయన్నారు. ఆ రహదారులపై ప్రయాణ చేయాలన్న భయపడే స్థితికి తయారైందన్నారు. అలాగే జిఎన్ఎస్ఎస్ కాల్వ ద్వారా ముచ్చుకొన చెరువుకు నీటిని తెప్పించే పనులు కూడా నత్తనడకన సాగుతున్నాయని, చెరువుకు నీరు వస్తే రైతులకు ఎంతో ప్రయోజనకరమని, పనులు పూర్తి చేసేందుకు కృషి చేయాలని కోరారు. గతంలో ఈ విషయాల పట్ల నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.

# గాయపడిన వారికీ డాక్టర్ ప్రసన్న కుమార్ వైద్యం



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలం లోని అబకపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన గంగమ్మ జలహారతి వచ్చిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి మరియు వైయస్అవినాష్ రెడ్డి ని చూసేందుకు వచ్చిన వైసీపీ కార్యకర్తలు, లింగాల మండలానికి చెందిన గుణకనపల్లి గ్రామ వాసి దాసరి కుళ్లాయప్ప మరియు పులివిందుల కాదర్ వల్లి కి క్రిందపడి స్వలప గాయాలుకగా అక్కడేవున్న హేల్త్ క్లినిక్ సెంటర్ వద్ద డాక్టర్ ప్రసన్న కుమార్ వారిసిబ్బంది కలసి తిట్మెంట్ సేసి పంపించారని డాక్టర్ తెలిపారు.

# పెరటి తోట సాగులో ప్రయోజనాలు

**డ్వాక్రా మహిళలకు విత్తనాల పంపిణీ**
**పాల్గొన్న డి ఆర్ డి ఎ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్యలక్ష్మి**

**వల్లూరు మేజర్‌న్యూస్ :** ఇంటి వద్ద పెరిటి తోటలు ద్వారా అవసరమైన కూరగాయలు సాగు కోసం కిచెన్ గార్డెన్ ప్రోగ్రాం కింద డ్వాక్రా మహిళలకు డిఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజలక్ష్మి విత్తనాలను పంపిణీ చేశారు మంగళ వారం ఏపీ సిఎన్ఎఫ్ ఏ గ్రేడ్ వరి మొదలగు కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు చిన్న లేబాక, పెద్దపుత్త దుర్గాయపల్లి గ్రామాలకు చెందినడ్వాక్రా గ్రూపు మహిళలకు గోంగూర తోటకూర చుక్కాకు కూర టమోటా బీర కాకర బెండ చిక్కుడు తదితర విత్తనాలతో కూడిన కిట్లను పంపిణీ చేశారు సంబంధిత అధికారులు పెరటి తోట కిచెన్ గార్డెన్ లో కూరగాయల సాగుపై డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఏపీ సీ ఎన్ఎఫ్ అడిషనల్ డిపిఎం వసంత కుమారి, ఏపీఎం పూర్ణిమ, సిసిలు, ఏపీ సీ ఎన్ఎఫ్ సిబ్బంది, డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు..



## మదర్ థెరిసా అవార్డు అందుకున్న ప్రొఫెసర్ డాక్టర్ సరిత

**సమాజానికి చేసిన సేవ, ఆమె అంకిత భావానికే ఈ గుర్తింపు విసి అల్లం శ్రీనివాసరావు ప్రశంస.**




**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** యోగివేమన విశ్వవిద్యాలయ బిజినెస్ మేనేజ్మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. సరితకు "మదర్ థెరీసా" పుట్టినరోజు వేడుకల సందర్భంగా విజయవాడలోని ఎక్సబి రే లిటరరీ కల్చరల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆమెకు "మదర్ థెరీసా అవార్డు" ప్రధానం చేయటం విశేషం.జాతీయ సేవా పథకం ద్వారా సమాజానికి ఆమె అందించిన సేవలను గుర్తించి 2002 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ గా,, 2023లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. సామాజిక సేవలో, మరోవైపు బోధనా, పరిశోధన రంగంలో పేటెంట్ సైతం అందుకున్న డాక్టర్ సరిత ను గుర్తించి ఈ అవార్డు ప్రధానం చేయటం, అవార్డు అందుకున్న ఆమెను విశ్వ విద్యాలయం తరపున అభినందిస్తూ, ఆమె ఈ సేవలను ఇలాగే కొనసాగిస్తూ మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆశిస్తూ ఉన్నామని యోగి వేమన విశ్వవిద్యాలయ వి.సి. అల్లం శ్రీనివాసరావు తెలిపారు.. అభినందించిన వారిలో రిజిస్టర్ ప్రొఫెసర్ పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్, సహచర అధ్యాపకులు ఉన్నారు.

## రోగులకు బ్రెడ్డు పండ్లు పంపిణీ

**దాసరి ఈశ్వరయ్య సేవలు మరువలేనివి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వవర్ధంతి సందర్భంగా రోగులకు జిల్లా చేనేత ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో పండ్లు ,బ్రెడ్డు పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిఒచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ యజమాని వీరారెడ్డి, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి లు హాజరై రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. దాసరి ఈశ్వరయ్య ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండల వైఎస్సార్సీపీ నాయకులు మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని, స్థానిక మూలవంక రింగు రోడ్డు వద్దనున్న వైయస్సార్ సర్కిల్ మరియు సాక్షి సర్కిల్ లోగల వై.ఎస్.ఆర్ విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించి, పుష్పగుచ్ఛాలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, ప్రజల హక్కుల కోసం పోరాడిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని, ఆయన విధానాలు ఎప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోతాయన్నారు

## దివంగత నేతకు ఘన నివాళి

**ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు - జోహార్ వైయస్సార్**



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సింహాద్రిపురం బస్టాండ్ , గురజాల సర్కిల్ , వైఎస్ఆర్ మెమోరియల్ పార్క్ , కుమరంపల్లి కాలనీ లోని వైఎస్ఆర్ విగ్రహాలకు వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం వైఎస్ఆర్ అమలు చేసిన సంక్షేమ పతకాలను వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు , బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వై.రామ్మోహన్ రెడ్డి, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు వి.రాజగోపాల్ రెడ్డి ,వి.అరవిందనాథ్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి ,శివ చంద్ర రెడ్డి ,జనార్దన్ రెడ్డి ,ప్రసాద్ రెడ్డి , నిలవర్ధన్ రెడ్డి , కృష్ణ రెడ్డి ,సుదర్శన్ రెడ్డి ,చెన్నకేసవ రెడ్డి, శివ రెడ్డి , సురేష్ ,అంకల్ రెడ్డి ,అఖిల్ రెడ్డి ,గోవర్ధన్ రెడ్డి ,ఎంపీటీసీ జాఫర్ ,సర్పంచులు ప్రహలాద్ రెడ్డి ,రామ్మోహన్ మైనార్టీ నాయకులు తాలూకా మైనారిటీ అధ్యక్షుడు బసీర్ ,నజీర్, షబ్బీర్, హాజీవలి, ముల్లాబిలాల్ ,గౌస్ ,సయ్యద్,గౌస్ పీర్ ,మూజుబుర్ ఎస్సి నాయకులు ప్రసాద్ ,గంగాధర్ ,శివ భవాని ,నాగలింగం పాల్గొన్నారు.

## మరుపురాని మహానేత వైఎస్ఆర్

**ఘనంగా 16వ వర్ధంతి వేడుకలు**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగింపు చేసిన మరపురాని మహానేత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్ఆర్సీపి వేంపల్లె మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు కొనియాడారు. మంగళ వారం వైఎస్ఆర్ 16వ వర్ధంతి సందర్భంగా వేడుకలను వైఎస్ఆర్సీపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోనీ వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం వైఎస్ఆర్ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధిని గుర్తు చేసుకున్నారు. పేదల పక్షపాతిగా అనేక సంక్షేమ పథకాలను శ్రీకారం చుట్టారని, ముఖ్యమంత్రి పదవికే వన్నె తెచ్చిన ఘనత ఆయనదేనని కొనియాడారు. సంక్షేమ పాలన ద్వారా ప్రజల గుండెల్లో చిరస్థాయి నేతగా వైఎస్ఆర్ నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మునీర్ బాషా, రవిశంకర్ గౌడ్, ప్రచార కమిటీ రాష్ట్రనేత నిసార్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్సార్

**రక్తదానం నిర్వహించిన 21వ వార్డ్ కౌన్సిలర్ కోడి రమణ**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల మనసుల్లో స్థిరస్థాయిగా నిలిచిన వ్యక్తి వైయస్సార్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం పులివెందుల వైయస్సార్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన కార్యక్రమంలో 21వ వార్డు కౌన్సిలర్ కోడి రమణ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా పులివెందుల పౌరపాలక ఇంచార్జ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, వైకాపా పులివెందుల పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి ఇతర వైకాపా నాయకులు రక్తదానం శిబిరానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కోడి రమణ మాట్లాడుతూ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన వ్యక్తి పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహెూన్నతమైన వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీస్ , కౌన్సిలర్ పురుషోత్తం డేనియల్, కో ఆప్షన్ చంద్రమౌళి, కోళ్ల భాస్కర్, వైకాపా నాయకులు ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల టీడీపీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు వెంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా అజ్జుగుట్టు రఘునాథరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఒక వరం లాంటిదని,సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం వల్ల అనేక కుటుంబాలకు ఊరట కలుగుతుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చంద్రబాబు సుపరిపాలనలో కొనసాగుతాయి అని తెలిపారు. అనంతరం చెక్కులు పొందిన లబ్ధిదారులు తమ అనారోగ్య పలు కారణాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లబ్ధి పొందడం సంతోషంగా ఉందని ఇలాంటి ప్రభుత్వం రానున్న కాలంలో కూడా ఇలాగే కొనసాగాలని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తడి చెత్త పొడి చెత్త- హాని కర చెత్త పై అవగాహన




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపల్ కమిషనర్ డి.రాముడు ఆదేశానుసారం వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు స్థానిక నగరి గుట్ట నందలి రెడ్డెమ్మ వీధి లోని మహిళలకు తడి చెత్త పొడి చెత్త మరియు హాని కర చెత్త లను వేరు చేసి పురపాలక సంఘం చెత్త సేకరణ వాహనాలకు అందించే విషయమై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం మటన్ షాపులను తనకీ చేసి షాపులను శుభ్రంగా ఉంచుకొని ప్రభుత్వ నిషేధించిన సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులను వాడరాదన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో మేట్ యాప్‌తో సమస్య పరిష్కారం

**- సౌకర్యం, సురక్షితమైన ప్రయాణం**

**- అభినందించిన ట్రిపుల్ ఐటీ డైరెక్టర్, ఏఓ**




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** విధ్యార్థులు రూపొందించిన ఆటో మేట్ యాప్ ద్వారా ప్రతిరోజు విధ్యార్థులు ఎదుర్కొనే ఆటో ప్రయాణ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. మంగళవారం ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో అధికారికంగా ఈ యాప్ ని ఆవిష్కరించారు. ఆటో కోసం ఎక్కువ సేపు వేచి చూడడం, ఎక్కువ మందిని ఎక్కించడం, సమయ పాలనలో స్పష్టత లేకపోవడం, బధ్రత, సౌకర్యం లోపించడం జరుగుతుంది. దీంతో ఆ సమస్యలకు సమగ్ర పరిష్కారం కోసం ఆటో మేట్ యాప్ ని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఆర్21 బ్యాచ్ విధ్యార్థులు రూపొందించారు. షెడ్యూల్ ప్రకారం ఆటో అందుబాటు, సురక్షిత, సౌకర్యమైన ప్రయాణంతో పాటు బధ్రత కలిగి ఉంటుందని విధ్యార్థులు వెల్లడించారు. యాప్ రూపొందించిన విధ్యార్థులు శివశంకర్, సాయినాథ్, రవితేజ, అంకిత్, సాయి, మణి లను డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఏఓ రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, సిఎస్సి హెచ్ఓడి రత్నకుమారి అభినందించారు. అనంతరం ప్రశంస పత్రాలు అందజేశారు.

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైయస్సార్

## -వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో వైయస్సార్ వర్ధంతి వేడుకలు

## -మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎం. సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి ఘన నివాళులు

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టరు మూలే సుధీర్ రెడ్డి వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అక్కడ నుంచి పార్టీ శ్రేణులతో కలిసి వ్యవసాయ మార్కెట్ యార్డ్ మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతు వైయస్సార్ చూపిన ఆప్యాయత, సంక్షేమ పథకాల దార్శనికత ఈ తరం మాత్రమే కాదు రాబోయే తరాలు కూడా ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల గుండె చప్పుడుగా నిలిచి పోయారని మాట తప్పని మడమ తిప్పని గుణంతో వైయస్సార్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పరితపించి పేద ప్రజలకు సుపరిపాలన అందించిన మహానేత వైయస్ఆర్ అని కొనియాడారు. వైయస్సార్ తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో నవరత్నాలు పథకాల ద్వారా ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి



అందించిన ఘనత వైఎస్ జగన్ కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, ఉప మండల అధ్యక్షులు మల్లు వెంకట మోహన్ రెడ్డి, పొన్న శీను, కౌన్సిలర్లు యర్రం రెడ్డి శ్రీధర్ రెడ్డి, నాగిరెడ్డి వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జక్కు కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మున్సిపల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి మాడిశెట్టి శివ, పట్టణ అధ్యక్షుడు జయరామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు మల్లు కేశవరెడ్డి, కరిముల్లా, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆనంద్ రెడ్డి, మేడ నాగరాజు, నారపురెడ్డి లతోపాటు పార్టీ నాయకులు దాసరి శివారెడ్డి, సానేపల్లె మధుసూదన్ రెడ్డి, వర్ర డేవిడ్, టైగర్ శివ, రమేష్ లతోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ల స్వేచ్ఛపై కూటమీ ప్రభుత్వ జులుం

## కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం హరింప చేసిన చంద్రబాబు

## వైయస్ జగన్‌కు ఫ్లెక్సీలు పట్టుకొని వినూతన స్వాగతం పలికిన మహిళలు




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మాజీ ముఖ్యమంత్రి రెండవ రోజు పర్యటనలో భాగంగా మంగళవారం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వేంపల్లి మండలం ఇడుపులపాయ లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్రెడ్డి ఘాటు వద్ద కుటుంబ సభ్యులతో కలసి నివాళులర్పించిన అనంతరం పులివెందుల మీదుగ లింగాల మండలం అంబక పల్లె గ్రామంలో గంగమ్మ కుంట వద్ద జల హారతి కార్యక్రమానికి ఆయన హాజరు అయ్యారు. మార్గమధ్యలో నల్లపురెడ్డి పల్లె గ్రామం వద్ద మహిళలు ఓటర్ల స్వేచ్ఛను హరింపజేసిన చంద్రబాబు, ఓటర్ల పై కూటమి ప్రభుత్వం జులుం, కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం మంట కలిసి పోయిందని మహిళలు వినూతన రీతిలో ప్లక్కాట్స్ పట్టుకొని ఆయనకు స్వాగతం పలికారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రామం చేరుకోగానే మహిళలు గుమ్మడికాయలతో దిష్టి తీసి కొట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో మహిళలకు స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. జరిగిన జడ్పిటిసి ఎన్నికలలో ఓట్లను స్వచ్ఛందంగా వైనికుండా హరింపజేశారన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని మేము ఎన్నడూ చూడలేదని వారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కారణజన్ముడు, కాంగ్రెస్ వాది

## చిత్రపటానికి ఘన నివాళులు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** దివంగత వైఎస్ఆర్ అసలు సిసలైన కాంగ్రెస్ వాదని, కారణజన్ముడని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి కొనియాడారు. మంగళవారం ఆయన 16వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి రైతు పక్షపాతి అన్నారు. వ్యవసాయం దండుగ కారాదు, పండుగ కావాలని ఆశించారన్నారు. ఉచిత విద్యుత్, వ్యవసాయ రుణాలు, విద్యుత్ బకాయిల మాఫీ, పంటల బీమా, ఇన్పుట్ సబ్సిడీ తదితర పథకాలను అమలు చేశారన్నారు. అలాగే తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలుగొండ, వెలిగల్లు, పోతిరెడ్డిపాడు తదితర సాగునీటి ప్రాజెక్టుల్లో సింహాభాగం వైఎస్ఆర్ హయాంలో పూర్తేన్నట్లు వెల్లడించారు. మహిళల, పేదల, విధ్యార్థుల పక్షాన నిలబడి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం చుట్టారన్నారు. రిమ్స్ వైద్య కళాశాల, ఆసుపత్రి, డెంటల్, నర్సింగ్ కాలేజీలు, స్పోర్ట్స్ స్కూల్, క్రికెట్ స్టేడియం, సెంట్రల్ స్కూల్, విమానాశ్రయం ఆధునీకరణ, యోగి వేమన యూనివర్సిటి, బుగ్గవంక సుందరీకరణ, బ్రహ్మం సాగర్, గండికోట రిజర్వాయర్ లు ఆయన హయాంలోనే ఏర్పడ్డాయన్నారు. దివంగత వైఎస్ఆర్ ఆశయ లక్ష్యం రాహుల్ గాంధీని ప్రధాని చేయడమేనని, ఆయన ఆశయ సాధనకు అంకితం, పునరంకితం అవుదామని తులసిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపించలి

## మున్సిపల్ కమిషనర్ రాముడు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఏ సమస్యనైనా సత్వరమే మున్సిపల్ అధికారులు పరిష్కార మార్గం చూపించే విధంగా చర్యలు చేపట్టాలని పులివెందుల పౌరపాలక కమిషనర్ రాముడు సూచించారు. వాటిలో భాగంగా మంగళవారం మున్సిపల్ కమిషనర్ డి రాముడు మున్సిపల్ డి. ఈ. సురేష్ బాబు తో కలిసి నక్కల పల్లి నీటి సరఫరా పైప్ లైన్ లీకేజీ తయారీ పనులను పరిశీలించారు. పైప్ లైన్ లీకేజీని త్వరగా పూర్తి చేసి ప్రజలకు నీరు అందించేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# వైద్య శిబిరాలు డాక్టర్ రమేశ్ పర్యవేక్షణ




**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** సెప్టెంబర్ 2 వ తేది రాష్ట్ర విద్యా మానవవనరుల శాఖామంత్రి నారా లోకేష్ మండలంలోని వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న సందర్భంగా, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వైద్యశిబిరాలు నిర్వహించారు. చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన డాక్టర్లు రాఘవేంద్ర, సునీత మరియు వారి సిబ్బంది ఆధ్వర్యంలో భారత కళాశాల, జెడ్పీ హై స్కూలు, కొప్పర్తి పారిశ్రామిక వాడలో ఈ శిబిరాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమాలను రాష్ట్రీయ బాలల మరియు శిశు ఆరోగ్య కార్యక్రమం జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రమేశ్ స్వయంగా సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఎల్లవేళలా ప్రజల ఆరోగ్యంపై అపారమైన శ్రద్ధ తీసుకుంటోంది. అందులో భాగంగానే ఈ శిబిరాలు నిర్వహించబడ్డాయి. ప్రజలు తమ ఆరోగ్య పరిరక్షణ కోసం ఈ శిబిరాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి,” అని సూచించారు. ఆరోగ్య విస్తరణాధికారి ఎం.వి.వి. ప్రసాద్, ఇతర సిబ్బంది కూడా శిబిరాల నిర్వహణలో చురుకుగా పాల్గొని, శ్రేయోభిలాషుల నుండి ప్రశంసలు పొందారు.

# ఆప్స జిల్లా ఉపాధ్యక్షుడిగా మూలే. రామ్మోహన్ రెడ్డి

## - అభినందనలు తెలిపిన పలువురు ప్రైవేట్ ఉపాధ్యాయులు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ పాఠశాలల సంఘం ఏపిపిఎస్ ఏ జిల్లా ఉపాధ్యక్షుడిగా దువ్వూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన శ్రీ శంకరాచార్య మరియు శ్రీ ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ మూలే రామమోహన్ రెడ్డిని నియమించినట్టు అప్సా రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్య రాజు మరియు గౌరవాధ్యక్షులు సుందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆది వారం నాడు కడప నగరంలోని ఎమ్మెస్సార్ హిల్స్ వ్యాలీలో జరిగిన రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో కడప జిల్లాకు సంబంధించిన ఈ నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. మంగళవారం ఈసందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడిగా నూతనంగా నియమిం చబడిన మూలే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు, నాయకులు విలేకరుల సహాయ సహకారాలతోప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్య, ప్రైవేట్ పాఠశాలల బస్సుల కాల పరిమితి 15 నుంచి 20 సంవత్సరాల వరకు పెంచడం వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర పెద్దల సహకారంతో పరిష్కరించే ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు. ఈ పదవికి ఎంపిక చేసినందుకు కాను జిల్లా అధ్యక్షుడు తవ్వా.సుధాకర్ రెడ్డి (రెయిన్బో హై స్కూల్ ,కాజీపేట)అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుముల .అనిల్ కుమార్ రెడ్డి( హ్యాపీ కిడ్స్ ,కడప)మరియు రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్య రాజు కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఆయన తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా రామ్మోహన్ రెడ్డి ఎన్నిక కావడం పట్ల పాఠశాలల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం సద్వినియోగం చేసుకోండి

## మున్సిపల్ కమిషనర్ శేషఫణి

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మున్సిపాలిటీ పుర ప్రజలకు ఒక గొప్ప సువర్ణ అవకాశం ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం సద్వినిగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శేషఫనణి తెలియజేశారు .మంగళవారం ఆయన ఈ పథకం సంబంధించి వివరాలను తెలియజేశారు. ఈ పథకం ద్వారా ప్రజలు లకు 223000 రూపాయలు సోలార్ విధ్యుత్ ఏర్పాటు చేయించబడును యస్. సి, యస్. టి వారికి ఉచితంగా సోలార్ ప్యానల్ ఇవ్వబడును ఇందులో జనరల్ కేటగిరి వారికి బి సి లకు 78000 సబ్సిడీ ఇవ్వబడును. ఇందులో దరఖాస్తుదారుడు 23000 రూపాయలు చెల్లించవలసి ఉంటుంది.ఎల్విన్ కంపెనీ 23 వేల రూపాయలు ఎల్విన్ కంపెనీ భరిస్తుందని తెలియజేశారు.ఒక లబ్ధిదారునికి 122000 రూపాయలు బ్యాంకు నుండి లోన్ ఇప్పిస్తుంది .ఈ సోలార్ ద్వారా ఒక నెలకు 450 యూనిట్స్ ఉత్పత్తి జరుగుతుంది.122000/- బ్యాంకు లోన్ ఇస్తుంది. నెలకు 1350 కంతు కట్టవలసిన ఉంటుంది ఈ ఋణం కు వడ్డీ 6 శాతం (0.50) ఇందులో లేటెస్ట్ మోడల్ ప్యానెల్స్ మరియు ఇన్వెర్టర్లు లభించును ఒక ఇన్వర్టర్ కు 10 సంవత్సరాల మరియు ప్యానల్ లకు 30 సంవత్సరాల వారంటీ లభించును సోలార్ ప్యానల్ నుండి ఇన్వెర్టర్ కు పంపించు వైర్లు గాల్వనైజేషన్ చేసి అందువల్ల వైర్లు తుప్పు పట్టడం జరగదు లైటింగ్ అస్ట్రా ద్వారా పిడుగులు వంటివి సోలార్ ప్యానల్ పైన పడవు 180 కె ఎం వేగంతో వేసే ఈదురుగాలు కూడా సోలార్ ప్యానల్ తట్టుకోగలదు సోలార్ విద్యుత్తు గృహ అవసరాలకు వాడుకోగా మిగిలిన విద్యుత్తు మూడు నెలలకు ఒకసారి లబ్ధిదారుని ఖాతాకు నేరుగా జమ చేయబడుతుంది .ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవలసిందిగా ఆయన తెలియజేశారు.



## బాల్ బ్యాట్మెంటన్ జాతీయ స్థాయికి ఎంపిక అయిన షెడ్రక్

**– చల్లబసాయపల్లె హైస్కూల్ విద్యార్థి**

**– అభినందించిన సర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయులు**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలంలోని చల్లబసాయిపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న షెడ్రాక్ బాల్ బాట్మెంటన్ పోటీలలో జాతీయ స్థాయికి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్షావల్లి , పిఈటి మాస్టర్ సుబ్బరాయుడు లు పేర్కొన్నారు. మంగళవారం పాఠశాల నందు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఆగస్టు 24వ తేదీన రాజంపేట నందు జరిగిన ఉమ్మడి జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ తరపున జిల్లా స్థాయిలో ఎంపికలు జరిగినవి. ఈ పోటీలలో చల్లబసాయపల్లె పాఠశాల నుంచి ముగ్గురు బాలికలు, ముగ్గురు బాలురు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు 9వ తరగతి చదువుతున్న సెడ్రాక్, 10వ తరగతి చదువుతున్న కీర్తి లు ఎంపికయ్యారు. తరువాత రాష్ట్ర స్థాయిపోటీలలో ఆగస్టు 29, 30, వ తేదీలలో ప్రకాశం జిల్లా నందు జరిగిన పోటీలలో నాలుగో స్థానం సాధించారు. 9వ తరగతి చదువుతున్న షడ్రక్ విద్యార్థి జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగిందని వారు తెలిపారు. త్వరలో జరగబోవు జాతీయస్థాయిలో కాల్ బ్యాడ్మింటన్ పోటీలలో షెడ్రాక్ పాల్గొంటారని వారు తెలిపారు.విద్యార్థిని అభినందించిన వారిలో గ్రామ సర్పంచ్ సంఘన చంద్రకళ , మాజీ సర్పంచ్ సంఘన లక్ష్మీనారాయణ రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నీ మాట- నీ ఉనికి ఎప్పటికీ మా గుండెల్లో పదిలమే

**వైయస్ వర్ధంతి సందర్భంగా – మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన**

**– 28వ వార్డు వైకాపా నాయకుడు మస్తాన్**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రైతు సంక్షేమానికి మార్గదర్శిగా ఆరోగ్యశ్రీ జలయజ్ఞం వంటి పథకాల ద్వారా ప్రజల హృదయాల్లో స్థిర స్థాయిగా నీ మాట– నీ ఉనికి ఎప్పటికీ మా గుండెల్లో పదిలంగా ఉంటుందని పులి వెందులలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని వైయస్సార్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది వైసిపి నాయకుడు మస్తాన్ అన్నారు. ఈ కార్య క్రమంలో భాగంగా మంగళవారం పులివెందల వైయస్సార్ ఆడిటోరియంలో మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ వీరారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై రక్తదాన శిబిరాలను పరిశీలించారు. వాటిలో భాగంగా 28వ వార్డు కౌన్సిలర్ గుల్జర్ బేగం భర్త మస్తాన్ వలి రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం తాను చేస్తూ తోటి స్నేహితులను వార్డులో మరికొందరితో రక్తదాన కార్యక్రమాన్ని చేపడుతూ, మనం ఒకరికి రక్తదానం చేయడం వలన ఒక నిండు ప్రాణాన్ని నిలబెట్టిన వారమవుతామని ప్రతి ఒక్కరిలోనూ సేవా భావం అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు వైకాపా నాయకుడు జగదీష్, చంద్రమౌళి, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, కోఆప్షన్ దాసరి చంద్రమౌళి, ఈశ్వరయ్య, వైద్య సిబ్బంది వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐ ని కలిసిన సొసైటీ చైర్మన్ మల్లు గోపాల్ రెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణ నూతన సీఐ విశ్వనాథ్ రెడ్డి ని సున్నపురాలపల్లె సహకార పరపతి సంఘం చైర్మన్ మల్లు గోపాల్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీఐ ని కలిసిన వారిలో జువారి కార్మిక నాయకులు దాసరి రమణా రెడ్డి, జువారి రిటైర్డ్ ఉద్యోగి నరసింహారెడ్డి, పరశురామి రెడ్డి శ్రీనివాసులు ఉన్నారు.

## నేత్రదానం చేయండి మరొకరికి చూపును ఇవ్వండి

**ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సురేష్ బాబు – కంటి వైద్య నిపుణులు చంద్రమౌళి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** నేత్ర దాన పక్ష ఉత్సవాల సందర్భంగా కడప జిల్లా అంధత్వ నివారణ సంఘం నేతృత్వంలో దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ఆశా మీటింగ్ లో డాక్టర్ సురేష్ బాబు ఆశా మీటింగ్ నందు ఆశా వర్కర్స్ కు మరియు ఏ ఎన్ మ్స్ కు సి హెచ్ ఓ స్ కు నేత్ర దానము గురించి అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణులు చంద్రమౌళి మాట్లాడుతూ ప్రపంచం లో ప్రతి 5 సెకండ్లకు ఒకరికి అందత్వము వస్తుంది. భారత దేశములో 2,70,000 మంది నేత్ర దానము అవసరం వున్నచో అయితే కేవలం 50,000 మంది మాత్రమే నేత్ర దానము చేస్తున్నారు., కావున ప్రతి ఒక్కరు తమ మరణ అనంతరం మట్టి లో గాలిలో కలిసి పోయే మన నల్లగుడ్డు పొరలు మాత్రమే దానము చేసినట్లు అయితే పూర్తి అంధత్వం తో బాధపడే అందుల ఇద్దరికి చూపు ను ఇచ్చిన వారము అవుతారు అని తెలిపారు. స్త్రీ పురుష, కుల, మత వయసు బేదం లేకుండా ఎవరు అయిన నేత్రం లను దానం చేయ వచ్చు అన్నారు, హెచ్ఐవి ఎయిడ్స్, కాన్సర్ తో బాధపడి చనిపోయిన వారి నేత్రం లు పనికి రావు అని తెలిపారు. ముందుగా మన ఆరోగ్య సిబ్బంది అందరు నేత్ర దానం చేసే దానికి ముందుకు వచ్చి మార్గ దర్శకు లు కావాలని కోరారు, తదుపరి ప్రతి సంవత్సరం ఆగస్టు 25 నుండి సెప్టెంబరు 8 వరకు జరిగే నేత్ర దాన పక్ష ఉత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాలు విరివి గా చేపట్టి అంధత్వం ను తగ్గించాలని కోరారు, ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్ సూపెర్వైసోర్స్ సువర్ణ, శాంతకుమారి, మల్లేశ్వరి, శివ గంగరాజు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఏఎన్ యం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## వైఎస్సార్ అంటేనే ప్రజల మనిషి

**వేముల మండల కన్వీనర్,జడ్పీటీసీ,ఎంపీపీ**



**వేముల మేజర్‌న్యూస్ :** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అంటేనే ప్రజల మనిషి అని ఆయన ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను సృష్టించిన మహా నాయకుడు అని వేముల మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,పీసీబీ సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ అన్నారు.మంగళవారం ఉదయం వేముల మండలం లోని స్థానిక వేముల లో గోపాల్ షాప్ వద్ద వైఎస్ఆర్ 16 వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి వేముల మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,పీసీబీ సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ లు స్థానిక వేముల మండల నాయకులతో కలిసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ అంటేనే ప్రజల మనిషి అని ప్రజల కోసం నిత్యం పరితపించే వారు అని ఆరోగ్యశ్రీ సృష్టి కర్త అని ఆయన చేసిన సేవలను నెమరు వేసుకున్నారు,తండ్రికి తగ్గ తనయుడు గా ఆయన కుమారుడు మరో రెండు అడుగులు ముందుకు వేసి అనేక పథకాలను అమలు చేశారు అని అన్నారు.జోహార్ వైఎస్ఆర్ అని నినాదాలు చేస్తూ ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లోవైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి,వైస్ ఎంపీపీ మల్ రెడ్డి,పెండ్లూర్ సర్పంచ్ నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి,రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మల్ రెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి,రామ సుబ్బారెడ్డి,లక్ష్మీ రెడ్డి,మల్లిఖార్జున రెడ్డి,బస్ సుబ్బారెడ్డి,మధు సుదన్ రెడ్డి,శ్రీనివాసులు, బొజ్జ శివ శంకర్ రెడ్డి, నాగప్ప,ఈ సి మహేశ్వర్ రెడ్డి, బ్రహ్మం రెడ్డి,నాయకులు కార్యకర్తలు సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## పేదల పాలిటి పెన్నిధి వైయస్ రాజశేఖర్ రెడ్డి

**ఘనంగా వైఎస్ఆర్ 16వ వర్ధంతి వేడుకలు – ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి – వైకాపా మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** తెలుగు రాష్ట్రాల పేదల పాలిటి పెన్నిధి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఎంపీపీ జయచంద్రారెడ్డి , మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి లు పేర్కొన్నారు. మంగళవారం దివంగత నేత శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా దువ్వూరు లోని వైఎస్ఆర్ సర్కిల్లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి , మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, కలిసి నివాళులర్పించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరాకి మహబూబ్ షరీఫ్, బొంతపల్లి వెంకట సుబ్బారెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, దండు చెన్నారాయుడు, మంచాల రాజగోపాల్ రెడ్డి, కుంపటి కాజా పీర్, యెమిరెడ్డి చంద్ర ఓబులరెడ్డి, విజయ్ కుమార్ యాదవ్, కోట రామ మునిరెడ్డి, ఇమామ్ భాష, కృష్ణయ్య యాదవ్, వివి స్వామి, కల్లూరు రమణారెడ్డి, నరసింహారెడ్డి, పఠాన్ నాసిర్, సోషల్ మీడియా కన్వీనర్ సన్నపల్లె దస్తగిరి కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఉన్నారు.

## రక్తదానం చేద్దాం- మరొక ప్రాణం కాపాడదాం

**వైయస్సార్సీపి యూత్ ప్రెసిడెంట్ రామ్ లక్ష్మణ్ రెడ్డి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** సమాజంలో ప్రతి మనిషి సేవాభావంతో సేవను అవలంబించుకోవడం బాధ్యతగా మెలగాలని రక్తదానం చేద్దాం మరొక నిండు ప్రాణాన్ని కాపాడుదాం అని వైయస్సార్ యూత్ ప్రెసిడెంట్ రామ లక్ష్మణ్ రెడ్డి,ఎస్టి సెల్ అధ్యక్షుడు రాజేష్, యూత్ నాయకులు ,మహేష్, నంద పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం పులివెందులలోని వైయస్సార్ ఆడిటోరియంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు . వాటిలో భాగంగా ముఖ్య అతిథులుగా పులివెందుల పురపాలక ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డిలు హాజరై రక్తదాన శిబిరాలను పరిశీలిస్తూ, దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువత పాల్గొని రక్త దానం చేయడం సంతోషించదగ్గ విషయమని, ప్రతి ఒక్కరిలోనూ ఇదే స్వచ్ఛంద సేవ పట్ల స్ఫూర్తి కలగాలని ప్రతి ఒక్కరిని ప్రోత్సహిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో, విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్రారెడ్డి, బన్ని శ్రీను , అఖిల్ , ఇక్బాన్, ఇంతియాజ్, అబ్దుల్ ఖాదర్, శివ, మహమ్మద్, భరత్, యువత పాల్గొన్నారు.

## బాలమ్మ సత్రంలో వైఎస్ఆర్ 16 వ వర్ధంతి వేడుకలు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండల వైయస్సార్ పార్టీ నాయకులు మంగళవారం కాశీనాయన మండలంలోని అమగంపల్లె దగ్గర ఉన్న బాలమ్మ సత్రంలో అనాథలతో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలను నిర్వహించుకున్నారు .ఈ సందర్భంగా కలసపాడు మండల ఉపాధ్యక్షుడు అన్నా రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా అనాథలకు సేవలు చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని అదేవిధంగా దివంగత నేత పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఆయనకు ఒక్కనికే దక్కిందని కొనియాడారు. అనంతరం వృద్ధులకు పండ్లు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఐటీ వింగ్ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు సురేష్ యాదవ్, జిల్లా బూతు లెవెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పగిడి థా మస్ ,కలస పాడు మండల యువ నాయకుడు రైస్ మిల్లు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# అంబకపల్లి గంగమ్మకుంటకు జలహారతులు

## వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ అవినాష్ రెడ్డి

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని అంబకపల్లి గ్రామంలోని గంగమ్మ కుంటకు జల హారతులు ఇస్తున్న సందర్భంగా మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మరియు కడప ఎంపీ అవినాష్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి అంబకపల్లి గ్రామ నాయకులు,ప్రజలు మహిళలు పిల్లలు పెద్దలు వారికి పూల వర్షం కురిపించారు.

### అంబకపల్లి గ్రామంలో జన సముద్రంలో జగనన్న

అంబకపల్లి గ్రామంలో ఒక్కసారిగా వచ్చిన జన సముద్రం మాజీ వైయస్ జగన్మోహన్ రెడ్డి చూసేందుకు కడప జిల్లా నుండి మరియు అనంతపురం జిల్లాల నుండి కూడా వచ్చిన నాయకులు కార్యకర్తలు అంబకపల్లి గ్రామ ప్రజలు వైయస్ జగన్మోహన్ రెడ్డికి

### గజమాలతో వారిని సత్కరించారు.

ఆ గ్రామ ప్రజలకు ఒక పండగ వాతావరణం నెలకొంది. మా గ్రామానికి మీరు చేసిన మేలును మేము ఎన్నటికీ మరువలేమని ఆ గ్రామ ప్రజలు వైఎస్ జగన్మోహన్ రెడ్డితో అన్నారు. గంగమ్మకుంటకు కృష్ణా జలాలు వచ్చేందుకు పైపులైనుకు దాదాపు రెండున్నర కోటి వ్యయంతో పైప్ లైన్ నిర్మించారు. గంగమ్మకుంటకు కృష్ణా జలాలు వచ్చి ఆ గ్రామ రైతుల కలలు నెరవేర్చిన కుటుంబం వైఎస్ కుటుంబమని ఆ గ్రామ ప్రజలు అన్నారు. గంగమ్మకుంటకు మీరు ఇచ్చినందున ఆ గ్రామమే కాక నల్లగొండ వారి పల్లె, మరియు నలిపిరెడ్డి పల్లె గ్రామాలకు కూడా బోర్లకు స్టోరేజ్ పెరిగినట్టు ఆ గ్రామ ప్రజలు తెలిపారు.



### గంగమ్మకుంటకు జలహారతి ఇచ్చేందుకు

మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ అవినాష్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం గంగమ్మకుంటకు వేద పండితులచే వారు గంగమ్మకుంటకు జల హారతులు ఇచ్చారు. పట్టు వస్త్రాలు పూలతో జలహారతులు ఇచ్చి టెంకాయ కొట్టి హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబకపల్లి గ్రామ నాయకులు బాబుల్ రెడ్డి, బండి శ్రీనివాసరెడ్డి, బండి వెంగల్ రెడ్డి, సర్పంచ్ భూషణ్ రెడ్డి,మండల నాయకులు, ఎంపీపీ, రమాదేవి,మల్లికార్జున్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, అలవలపాటి మనోహర్ రెడ్డి,కోమనూతల పుల్లారెడ్డి, ఎగువపల్లి,నాగ చంద్ర రెడ్డి, గంగాధర్ రెడ్డి, రవిచంద్ర రెడ్డి, మురారి చింతల,బాబా హుస్సేన్, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి

## దివ్యాంగుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేష్ డిమాండ్




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించినవిధంగారాష్ట్రవ్యాప్తంగా ఉన్న దివ్యాంగులందరికీ ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని దివ్యాంగుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బద్వేల్ పట్టణమునందు మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో దివ్యాంగ సభ్యుల సమావేశం లో మాట్లాడుతూ.. రాష్ట్రంలో శ్రీ శక్తి పథకం కింద స్త్రీలకు ఉచిత ప్రయాణం కల్పించిన విధంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి దివ్యాంగులకు ఉచితంగా ప్రయాణం సౌకర్యాన్ని కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5 లక్షల మంది వరకు దివ్యాంగులు ఉంటే వారికి ఉచిత ప్రయాణం కల్పించడంలో ప్రభుత్వం వివక్ష చూపిస్తుందన్నారు. వయోవృద్ధులు వికలాంగులు మరియు హిజ్రాల సంక్షేమ శాఖ తో సంబంధం ఉన్నటువంటి హిజ్రాలకు ఉచిత ప్రయాణం వర్తింపజేసినప్పుడు దివ్యంగు లకు ఎందుకు ఇవ్వరని ఆయన ప్రశ్నించారు. స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీకి నష్టాలను కట్టే ప్రభుత్వం.. దివ్యాంగులకు ఉచిత ప్రయాణం పెద్ద నష్టమేమి కాదన్నారు.. ఆర్టీసీలో దివ్యాంగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు ప్రభుత్వం దీనిపైన ప్రకటన చేయకపోతే ఆర్టీసీ డిపోల ముందు దివ్యాంగుల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు చింతకుంట రఫీ, కార్యదర్శి కడప చిన్న మౌలాలి, గౌరవ ఆహ్వానితులు గంగన్నపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ తో పరిశ్రమలకు విద్యకు ప్రాముఖ్యత

## రాష్ట్ర మంత్రిని కలిసిన మహేశ్వరరెడ్డి



**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** కమలాపురం నియోజకవర్గ పరిధిలో పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలకు మంగళవారం విచ్చేసిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వరరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు కడప విమానాశ్రయంలో మంత్రికి స్వాగతం పలికారు సీఎం తనయుడు నారా లోకేష్ ఏపీలో పరిశ్రమలు ఎక్కువగా నెలకొల్పడం నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారన్నారు పరిశ్రమలు విద్యకుప్రాముఖ్యతనిస్తూ అభివృద్ధికి నారా లోకేష్ బాటలు వేస్తున్నారని మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు

# లోకేష్‌తో అలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి కుటుంబం భేటీ

## ఇబ్బందులు అడిగి తెలుసుకున్న మంత్రి



**కడప - మేజర్‌న్యూస్ :** వర్గ విభేదాల తెలుగుదేశం పార్టీలో ఒక వర్గానికి చెందిన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు మంగళవారం రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి , తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలిశారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. అన్ని విన్న లోకేష్ నేను మీతో మాట్లాడుతాను. సమన్వయంతో చూస్తాను. సహకారం ఉంటుందనీ వారికి చెప్పినట్లు తెలిసింది. లక్ష్మిరెడ్డి తో పాటు ఆయన కుమారుడు సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు మన్మోహన్ రెడ్డి, కోడలు కార్పొరేటర్ ఉమాదేవిలు లోకేష్ తో మాట్లాడారు. చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలేటిపల్లె క్యాంప్ కార్యాలయం వద్ద వారు మంగళవారం లోకేష్ ను కలిశారు. ఇదిలా ఉంటే నాలుగైదు రోజుల క్రితమే చంద్రబాబు నాయుడు కార్యాలయం నుంచి పిలుపు రావడంతో వెళ్లి లక్ష్మి రెడ్డి ఆయన కుమారుడు మన్మోహన్ రెడ్డిలు వెళ్లి కలవడం జరిగింది.అయన కూడా సానుకూలంగా మాట్లాడి సర్దుకు పోయి పార్టీ కోసం పని చేయాలని సూచించినట్లు తెలిసింది. ఇంతకాలంగా తనకు కడప అసెంబ్లీ లో ప్రాధాన్యం లేకుండా పోయిందని, సొంతపార్టీ నుంచే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందనే అసంతృప్తితో ఉన్న వారితో చంద్రబాబు నాయుడు మాట్లాడటం, లోకేష్ కూడా సానుకూలంగా మాట్లాడటంతో ఇప్పుడు కడప తెలుగుదేశం పార్టీలో ఈ అంశ చర్చనీయాంశం గా మారింది. లక్ష్మి రెడ్డి కుటుంబానికి రాజకీయంగా ప్రాధాన్యం కల్పించే అవకాశాలు కూడా ఉన్నట్లు ఆయన సన్నిహితులు భావిస్తున్నారు.

# సమగ్ర నివేదికతో సర్వసభ్య సమావేశంకి రావాలి

## ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ



**వేముల మేజర్‌న్యూస్ :** వేముల మండలంలో నేడు జరిగే మండల సర్వసభ్య సమావేశం కు మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రతిఒక్కరూ తప్పకుండా సమగ్ర నివేదికతో సమావేశం కి రావాలి అని వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగాదేవి వెంకట నారాయణ అన్నారు. మంగళవారం ఉదయం ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ వేముల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 3వ తారీకు అనగా నేడు బుధవారం ఉదయం 10:30 నిమిషములకు, వేముల మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభా భవనం నందు జరుగును అని ,కావున మండల సాధారణ సర్వసభ్య సమావేశం కు సభ్యులందరూ హాజరుకావాలని మండలం లోని అన్ని శాఖల అధికారులు సమగ్ర నివేదికతో సమావేశం కు రావాలి అని పేర్కొన్నారు. వేముల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం కి జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు మరియు ఎంపిటీసీలు కో ఆప్షన్ సభ్యులు వీలు కలుగజేసుకుని తప్పక హాజరు కావాలన్నారు.ఆయా శాఖల అధికారులు తప్పకుండా సమగ్ర నివేదిక తో సమావేశం కి ,సమయ పాలన పాటించి రావాలన్నారు.మధ్యాహ్నం భోజనం అనంతరం సమావేశం ముగుస్తుంది అని వారు అన్నారు.

# వై.వి.యు.భవనాలకు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** యోగివేమన విశ్వవిద్యాలయం అకాడమిక్ బిల్డింగ్, ఆడిటోరియం, వెయిటింగ్ రూమ్ రిస్ట్ రూమ్ నిర్మాణాల శంకుస్థాపన శిలాఫలకాన్ని మానవ వనరుల అభివృద్ధి, సమాచార సాంకేతిక శాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. పెండ్లిమర్రి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మంగళవారం ఉదయం భారత ప్రభుత్వం ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్ (పీఎం ఉష) రూ.10.5 కోట్లతో యోగివేమన విశ్వవిద్యాలయ భవన నిర్మాణాలు ప్రారంభ కార్యక్రమం యోగి వేమన విశ్వవిద్యాలయం. వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. మంత్రి హాజరై జ్యోతి ప్రజ్వలన, శిలా ఫలకం ప్రారంబించారు. విశ్వవిద్యాలయ అవసరాలను వీసీ మంత్రి దృష్టికీ తెచ్చారు. కార్యక్రమం లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఎస్.సవిత, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, కమలాపురం ఎం.ఎల్.ఎ.పి. కృష్ణ చైతన్య రెడ్డి,ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి,రిజిస్ట్రర్ ప్రొఫెసర్ పి. పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్, ప్రొద్దుటూరు వైయస్సార్ ఇంజ నీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.జయరామిరెడ్డి.పి.ఎం ఉష విశ్వ విద్యాలయ సమన్వయకర్త డా తుమ్మల చంద్ర శేఖర్, పాలకమండలి సభ్యులు ప్రొఫెసర్ చద్రమతి శంకర్, మాదక్క, డీన్ లు, ప్రొఫెసర్లు, అసో సియేట్ ప్రొఫెసర్స్,అకడమిక్ కన్సల్టెంట్లు,బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కీటక జనిత వ్యాధులపై అవగాహన

## మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి




**కలసపాడు:మేజర్‌న్యూస్ :** కీటక దోమల ద్వారా వచ్చే వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పోరుమామిళ్ల మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహ రెడ్డి తెలిపారు. మంగళవారం కలసపాడులో 'ఆశా డే' సందర్భంగా డాక్టర్ శైలజ, డాక్టర్ సాయి తేజ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోమురికి కాలువలు చెరువులు కుంటలు బావులు బోర్లు వద్ద అలాంటివి మురికి నీరు ఎక్కడ అయినా మురికి నీరు నిల్వ ఉన్నట్లయితే స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకు రావడం చాలా మంచిదని వారు తెలియ జేశారు.గ్రామాలలోని స్వచ్ఛ కార్యకర్తల ద్వారా స్వపర్లు ఎం.ఎల్.హెచ్.పిలు ఏ.ఎన్.ఎం.లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పగలే వెన్నెలాయే కరెంట్ బిల్లు మోపెడాయే



**పులివెందుల మేజర్‌న్యూస్** : పులివెందుల పట్టణంలోని సదాశివారెడ్డి ఆసుపత్రి ఏరియాలో పగలు లైట్లు వెలుగుతూ ఉండడంతో కరెంట్ బిల్లు మోపెడు అవుతుందని స్థానిక ప్రజలు అంటున్నారు. రాత్రింబవళ్లు ఈ విధంగా వీధిదీపాలు వెలుగుతూ ఉంటే ఇప్పటికే మున్సిపాలిటీలక్షలలో కరెంట్ బిల్లు చెల్లించాల్సి ఉంది. ఈ విధంగా లైట్లు వెలుగుతూ ఉంటే ఇంకా ఎక్కువ కదా అని ప్రజల ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వీధిలైట్లకు స్విచ్ లు బిగిస్తే బాగుంటుందని వారు అంటున్నారు.

## ఇంటింటా ఫీవర్ సర్వే లార్వా సర్వే చెయ్యాలి




**పులివెందుల మేజర్‌న్యూస్** : పులివెందుల అర్బన్ నగరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ : స్నేహ ప్రత్యూష ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమము నిర్వహించడమైనది. ఈ సందర్భంగా డాక్టర్: స్నేహ ప్రత్యూష మాట్లాడుతూ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ప్రతి రోజు మీకు కేటాయించున గృహాలలో ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలని, ఎవరికైనా జ్వరం ఉన్నట్లు అయితే వెంటనే రక్త పరీక్ష చెయ్యాలి అని అనారోగ్యంతో ఎవ్వరైనా బాధపడుతున్నట్లు అయితే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ హాస్పిటల్ మాత్రమే వెళ్లాలని, ప్రభుత్వ హాస్పిటల్ లో అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేస్తారని ప్రజలకు తెలియజేయాలని అలాగే మీ పరిధిలోని ప్రభుత్వ హాస్టల్ ను ప్రతి వారానికి ఒక సారి సందర్శించి విద్యార్థుల ఆరోగ్య సమాచారం తెలుసుకోవాలి అని ఆరోగ్య కార్యకర్తలకు , ఆశా కార్యకర్తలకు తెలియజేశాము అని డాక్టర్:స్నేహ ప్రత్యూష అన్నారు. అలాగే సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి దోమలు వృద్ధి చెందే అవకాశం ఎక్కువ కాబట్టి నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని నీరు నిలిచి, దోమలు గ్రుడ్డు పెట్టె అవకాశం ఉంటుంది కావున ప్రతి ఒక్కరు నీటి తోట్లు,నీటి డ్రమ్ములు,బానలు నీరు నింపుకొనే ఇతర పాత్రల మీద మూతలు ఉంచాలి అని, పనికిరాని ప్లాస్టిక్ సామానులు తాగి పడేసిన కొబ్బరి బొండాలు ఇంటి పరిసరాలకు దూరంగా ఉంచాలని ప్రజలకు ఫ్రైడే-డ్రైడే ప్రాముఖ్యత తెలియజేయాలని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో శేషగిరి నాయక్. ఆరోగ్య , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవే నిజమైన వేడుక వృద్ధుల ఆశీస్సులే పవన్ కళ్యాణ్‌కి గొప్ప బహుమానం"

### అజ్జుగుట్టు రఘునాథరెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్** : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పులివెందుల వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం , పండ్లు వెంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి అందజేస్తూ నిజమైన సేవా స్ఫూర్తికి నిదర్శనం. వృద్ధులు పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీస్సులు ఇచ్చారు. ఈ సందర్భంలో కూటమి నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో దయ, కరుణ విలువలను పెంపొందించి ప్రజల్లో సేవా భావనకు నూతన జోష్ నింపుతాయి."అని అజ్జుగుట్టు రఘునాథరెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ వాసులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరపురాని మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి

### దివంగత నేత వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం - మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**పులివెందుల మేజర్‌న్యూస్** : పులివెందుల పట్టణంలోని వైయస్సార్ ఆడిటోరియంలో వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిర కార్యక్రమాన్ని వైకాపా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ మెగా రక్త శిబిరంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పలు కుల సంఘ నాయకులు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ రక్త దాన శిబిరాన్ని మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, యువ నాయకులు పెద్దరంగాపురం గ్రామం , బీటెక్ బల్లక్కగారి ప్రతాప్ రెడ్డి లు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శిబిరాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరపురాని మహానేత దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి మరణించినప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయానన్నారు. ఆరోగ్యశ్రీ, ఉచిత గుండె ఆపరేషన్ ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడి వారి కుటుంబాల జీవితాలలో వెలుగు నింపారు అన్నారు. 104, 108, ఫీజు రివెంబర్స్ మెంట్ లాంటి పథకాలను పెట్టి ఎంతోమంది గుండెల్లో నిలిచిపోయారన్నారు.



మరపురాని మహానేత వైయస్సార్ అన్నారు. ఈ కార్యక్రమంలో అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్, మాజీ చైర్మన్ రసూల్, వైస్ చైర్మన్ హఫీజ్, కోళ్ల భాస్కర్, రామ లక్ష్మణ్ రెడ్డి, రాఘవేంద్రారెడ్డి, నూరుల్లా, కౌన్సిలర్ చంద్ర, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ యజమాని వీరారెడ్డి, స్నేహితుమృత సేవ సమితి అధ్యక్షుడు రాజు, పెద్ద వీరయ్య, కౌన్సిలర్ మళ్ళీ, హరి, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి,మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి ,రామనాథ రెడ్డి,కౌన్సిలర్ చంద్ర,కేశవ రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి,అశోక్ రెడ్డి, హరీష్, శివ, చాలామారెడ్డి,బోసు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ రైతు విజ్ఞాన యాత్రలు




**పులివెందుల మేజర్‌న్యూస్** : వ్యవసాయ శాఖ పులివెందుల మరియు ముదునూరు డివిజన్ రైతు విజ్ఞాన యాత్ర ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అరటి పరిశోధన కేంద్ర రీచార్జ్ అసోసియేట్ ప్రవీణ ఆధ్వర్యంలో ప్రస్తుతం జరిగే పరిశోధన గురించి రైతులకు వివరించారు. పులివెందుల మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ శాస్త్రవేత్తలు సూచించిన మోతాదులలో గురువులు తెలుగులో మందులు రైతులు పొలాలలో ఉపయోగించాలని, సహజసిద్ధమైన ఎరువుల వినియోగం, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, జీవ శిలీంద్ర నాశకాలు మరియు వివిధ రకాల పురుగులు, తెగుళ్ల నివారణకు రసాయనాలు, సమగ్ర సమస్య రక్షణ చర్యలు మరియు సమగ్ర యాజమాన్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు సునీల్ కుమార్ రెడ్డి, రాజారెడ్డి రవికుమార్ రెడ్డి రమాదేవి తరుణ్ చంద్రారెడ్డి భాస్కర్ రెడ్డి నూర్జహాన్ మరియు ఇతర రైతు సోదరులు పాల్గొన్నారు.

## బీమా వారోత్సవాల్లో భాగంగా

### ఎల్ ఐ సి కాంప్లెక్స్ లో స్వచ్ఛభారత్ - ఉద్యోగులకు క్విజ్ ప్రోగ్రాం - విద్యార్థినులకు వక్తృత్వ పోటీ - మొక్కల పంపిణీ చేసిన ఎల్ఐసి అధికారులు



**కడప సిటీ మేజర్‌న్యూస్** : బీమా వారోత్సవాలలో భాగంగా ఎల్ఐసి ఉద్యోగులు స్థానిక డివిజనల్ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కల్ని, చెత్తా చెదారాన్ని ఏరిపారేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.కె.ఆర్.వి. రవికుమార్ కూడా పాల్గొనడం విశేషం. ఉద్యోగులకు స్థానిక ఎల్ ఐ సి సభా భవనం లో క్విజ్ ప్రోగ్రాం నిర్వహించారు. మొత్తం 5 టీమ్ లు పాల్గొన్నాయి. 13 రౌండ్లు నిర్వహించారు. ఉత్సాహంగా ఈ కార్యక్రమం జరిగింది. శాస్త్రి, సుధాకర్, రాకేష్, ఆర్కాట్ శ్రీనివాస్ లతో కూడిన కమిటీ దీన్ని నిర్వహించింది. కడప గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినులకు ఎల్ ఐ సి అధికార్లు క్విజ్ నిర్వహించారు. '78 ఏండ్ల స్వతంత్ర భారతం' అనే అంశంపై ఇది జరిగింది. మొత్తం 14 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయురాళ్ళు మంజుల, అయేషా తస్లీం పాల్గొన్నారు. మేనేజర్ సత్యప్రసాద్, మహేశ్వర్ రెడ్డి, కుమార్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎల్ ఐ సి నుంచి వెంకటేశ్వర రెడ్డి, సరళ, శ్రీవాణి, రఘునాథరెడ్డి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. మొక్కల పంపిణీ : వారోత్సవాల్లో భాగంగా ఎస్డిఎం రవికుమార్ ఉద్యోగులకు, గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినులకు ఎల్ ఐ సి సిబ్బంది బృందం మొక్కల పంపిణీ చేసి, మొక్కల పెంపకం ప్రాధాన్యతను వివరించారు.

## జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**కలసపాడు మేజర్‌న్యూస్** : కలసపాడు మండలంలో జనసేన పార్టీ బద్వేల్ నియోజకవర్గ జనసేన నాయకులు భవనాసి ఈశ్వర్ రెడ్డి, ఆధ్వర్యంలో చాడ శ్రీకాంత్ రెడ్డి గంధంశెట్టి చంద్రహాస్ తిమ్మిశెట్టి నవీన్ అధ్యక్షతన కోటపాటి వెంకటేష్ తుడుమెళ్ళ సురేంద్ర తమ్మిశెట్టి రమణయ్య పర్యవేక్షణ లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు అభయాంజనేయ స్వామి గుడిలో పవన్ కళ్యాణ్ పేరు మీద పూజా కార్యక్రమం తదనంతరం మధ్యాహ్నం మూడు రోజుల కూడలిలో కేక్ కటింగ్ మరియు సాయంత్రం జడ్పిహెచ్ఎస్ బాలుర హైస్కూల్లో విద్యార్థులకు మొక్కల పంపిణీ కార్యక్రమం జిల్లా పరిషత్ హై స్కూల్ లో మొక్కలు నాటే కార్యక్రమం కలసపాడు మండల యూత్ లీడర్ తిమ్మిశెట్టి నవీన్ పెద్దయ్య ప్రసాద్ రవి అశోక్ ఉదయ్ కుమార్ సురేష్ వెంకటసుబ్బయ్య వెంకటేష్ సంజయ్ సాయికుమార్ చందు మురళి శివ వెంకటేష్ టిడిపి యువ నాయకులు శ్రవణ్ కుమార్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కలసపాడు రత్న సుభాషిని పి రమణయ్య తంబలపల్లె సెక్షన్ ఆఫీస్ పోరుమామిళ్ల రేంజికలసపాడు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ హెడ్మాస్టర్ రామయ్య మరియు పిఈ టి రవిచంద్ర వారి ఆధ్వర్యంలో విద్యార్థుల చేత మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది.

## విశ్వప్రగతి చిట్స్‌లో పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు



**కడప టౌన్, మేజర్‌న్యూస్** : జనసేన పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నగరం లోని శ్రీ విశ్వ ప్రగతి చిట్స్ ఆఫీస్ నందు భారీ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .కడప జనసేన పార్టీ నాయకులు తుంగా రమణయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు, మెగా అభిమానులు, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలతో ఉండే ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్ అని తెలిపారు. భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్న బాబు, కోల మల్లి, కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు రంజిత్ కుమార్, పోలదాసు నాగరాజు, ఉంగరాల విజయ్, తిరుమల శెట్టి సిద్ధార్థ, తోటా సుమన్, ఉప్పు గణేష్, తుంగా కిరణ్, తుంగా శ్రీను, రాజేష్, సాయి కృష్ణ ఆచారి, అతికారి నాగేంద్ర, బాలు నాయక్, కుమార్ నాయక్, సుధీర్ నాయక్, వెంకట్, సద్దాం, రామకృష్ణ, గిరి పాల్గొన్నారు.

## ఘనంగా 16వ వై.యస్.ఆర్. వర్ధంతి వేడుకలు



కలసపాడు మేజర్‌న్యూస్ : దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగావై యస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెల్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని దూలంవారిపల్లె, కొండపేట,తెల్లపాడు దళిత కాలనీ వాసులు ప్రజలు వైసిపి నాయకులు సర్పంచ్ తనయుడు జయన్న, సోషల్ మీడియా కన్వీనర్ కొర్రపాటి ఇద్రీ నాద్, వై సీ పీ నాయకుడు బొంత సుబ్బయ్య కోడిగుడ్లపాడు రామిరెడ్డి, వై సీ పీ యస్సీ నాయకుడు తప్పెట నాగయ్య, వెంకటర మణయ్య. యనకి రమణ,మల్లయ్య గారి రామయ్య కార్యకర్తలు యువత మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలు కనబడవా?

మొద్దు నిద్రలో ఆర్ అండ్ బి అధికారులు. - సిపిఐ సూటి ప్రశ్న



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : హైవే రోడ్డుపై ప్రధాన జాతీయ రహదారిపై ఏర్పడిన మోకాటిలోతు గుంతలు పూడ్చే అధికారులు లేరని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్,మండల కార్యదర్శి రవికుమార్, కేశవ లు మండిపడ్డారు. కడప నుండి విజయవాడ కు వెళ్లే ప్రధాన రహదారి పోరుమామిళ్ల మండలంలోని కాల్వకట్ట వద్ద ద్విచక్ర వాహనదారులు ఎంతోమంది గుంతల్లో పడి వాహనాలు పాడై, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లారీ, బస్సుల కట్టలు విరిగిపోతున్నను ఈ రోడ్డుకు మాకు ఎలాంటి సంబంధం లేదన్న రీతిలో ఆర్ అండ్ బి అధికారులు ఉండడం సిగ్గుమాలిన చర్య అన్నారు.జాతీయ రహదారిపై ఈ రకమైన గుంతలు ఉంటే రాత్రిపూట వాహదారుల పరిస్థితి ఏమిటని అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా రోడ్ల భవనాలు శాఖ అధికారులు మరమ్మతులు చేసి ప్రజల ఇబ్బందులు తీర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు సనమల చెన్నయ్య,, శ్రీను, బెల్లం బాషా, విష్ణు, చంద్ర, రామకృష్ణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు



దువ్వూరు, మేజర్‌న్యూస్ : దువ్వూరు లో డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా మైదుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి జనసేన కూటమి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఒక కులం ప్రాంతం నకు సంబంధించిన వ్యక్తి కాదు అని అన్ని కులాలు, మతాలు ఆరాధించే నాయకుడు అని కొనియాడారు.డిప్యూటీ సీఎం గారి పుట్టిన రోజు జరుపుకోవడం ఆనందం గా ఉందని ఇలాంటి పుట్టిన రోజులు నిండు నూరేళ్ళు జరుపుకోవాలని , అలాగే జనసేన పార్టీ అభివృద్ధికి మా కార్యకర్తలు వీర మహిళలు శక్తి వంచనలేకుండా కృషి చేసి మైదుకూరు నియోజక వర్గంలో పార్టీ జండా రెపరెపలాడించే బాధ్యత తీసుకుంటామని అందుకు అందరూ కలిసి కట్టుగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే జనసేన యువ నాయకులు అర్థాకుల భరత్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పట్టణ టిడిపి ఇన్చార్జి పాపినేని రాంబాబు హాజరయ్యారు.ఈ క్రమంలో జనసేన నాయకులు రామచంద్ర, కొండయ్య, బాలుడు, కృష్ణయ్య, రాము, గౌతం , సంజీవరాయుడు, శెట్టి నాగరాజు యాదవ్, అందే శ్రీనివాసులు, గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, బందే ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపిజిఎల్ఐ చెల్లింపుల్లో ఆలస్యం తగదు - యుటిఎఫ్



కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ జీవిత బీమా సంస్థ ఏపిజిఎల్ఐ పరిణతి బాండ్ల చెల్లింపులోనూ మరియు లోన్ల చెల్లింపులో ఆలస్యం తగదని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు తెలిపారు.మంగళవారం సాయంత్రం ఏపీజీఎల్ఐ జిల్లా కార్యాలయంలో సహాయ సంచాలకులు రమేష్ బాబు ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ చాలామంది ఉపాధ్యాయుల జీవిత బీమా పాలసీలు మెచ్యూర్ అయ్యాయని వాటిని డీడీవోలు ఆమోదించి ఏపీ జి ఎల్ ఐ కార్యాలయానికి పంపడం జరిగిందని అయితే ఏపీజీఎల్ఐ కార్యాలయంలో సుదీర్ఘ కాలంగా వాటిని పరిష్కరిం చకుండా ఉంచడం జరుగుతున్నదని తెలిపారు.ఇలా నెల తరబడి బిల్లులు పెండింగ్ లో ఉండడం వల్ల ఆర్థికంగా ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. వ్యక్తిగత మరియు ఆరోగ్య అవసరాల నిమిత్తం లోన్లు పెట్టుకున్న ఉపాధ్యాయుల విషయంలోనూ ఆలస్యం జరుగుతున్నదని తెలిపారు. మెచ్యూర్ అయిన బాండ్లు మరియు లోన్లు త్వరితగతిన చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## చెన్నూరులో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు




చెన్నూరు మేజర్‌న్యూస్ : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో జనసేన పార్టీ కమలాపురం ఇంచార్జి ఇందిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,జనసేన చెన్నూరు మండల అధ్యక్షుడు అద్దంకి విశ్వనాధ్,చెన్నూరు మండల ఉపాధ్యక్షుడు లింగాల శివ శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం శివాల యంలో పవన్ కళ్యాణ్ పేరు మీద ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకకు కమలాపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ వేణుగోపాల్ రెడ్డి హాజరై భారీ కేక్ కట్ చేసి సంబరాలను ప్రారం భించి స్వీట్లు పంచి పెట్టారు. ఉపముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు సంద ర్భంగా భారీ కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా తమ నాయకుడు దేవుని దీవెనలతో ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జన సైనికులు హరి రాయల్, జనసేన, బీజేపీ,టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రజకులకు ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలి

రాష్ట్ర టూరిజం బోర్డు మాజీ డైరెక్టర్ జయన్న



కడప టౌన్, మేజర్‌న్యూస్ : రాజంపేట నియోజకవర్గ పరిధిలోని బోయినపల్లి పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు రజక వృత్తిచేసే వారిని కలిసి వారితో మాట్లాడారని, రజకుల నిజజీవితాలను , కష్టాలను కళ్ళార చూసినా సీఎం మనసు చలించడం లేదని రాష్ట్ర టూరిజం బోర్డు మాజీ డైరెక్టర్ లోగిడి జయన్న అన్నారు. కడపలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు కుల, మత, లింగ, వర్గ,వర్ణ భేదం లేకుండా మనిషి పుట్టుక నుండి చావు వరకు నిరంతరం మురికి బట్టలు శుభ్రం చేస్తున్న రజకుల బ్రతుకులు మాత్రం ఏమాత్రం మారలేదన్నారు. ఒక్కో నియోజక వర్గంలో సుమారు 10 వేలకు పైగా ఓట్లున్న రజకులకు ప్రతి ఎన్నికల్లోనూ చంద్రబాబు వాగ్దానాలు చేయడం, ఎన్నికల ముందు రజకులను ఎస్సీ జాబి తాలో చేర్చుతామని చెప్పడం పరిపాటిగా మారిందన్నారు. కంటితుడుపు చర్య గా గతంలో ఆంధ్ర వర్సిటీకి చెందిన ముగ్గురు ప్రొఫెసర్ లతో కూడిన త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ఇప్పటికైనా కళ్ళు తెరిచి రజకులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.రజక ఎస్సీ రిజర్వేషన్ అమలు విషయంలో ఎన్డీయేలో భాగస్వామిగా ఉన్న టిడిపి ప్రభుత్వం 2014, 2024 ఎలక్షన్ ప్రచారంలోనే బిల్లును కేంద్రానికి సిఫార్సు చేస్తామని చెప్పిన హామీని అధికారంలోకి రాగానే మరచిపోయారని దుయ్యబట్టారు. దివంగత జననేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అమలు పరిచిన అనేక సంక్షేమ కార్యక్రమాలతో ఇప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు.ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకొని చిన్న వయసులోనే సీఎం అయిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల అవసరాలకు, అభివృద్ధికి సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలు గడప గడపకు అందించారని తెలిపారు. సీఎం పర్యటనలో రజకులతో మాట్లాడుతున్న సమయంలో రాష్ట్ర రజక కార్పోరేషన్ ఛైర్మన్ కనిపించకపోవడం శోచనీయమని వారు తెలిపారు

## పేదలపాలి పెన్నిధి - సామాజిక సేవే ఆయన లక్ష్యం

సుబ్రహ్మణ్యం కు ఘన నివాళిలో - ఐడిజెఎస్



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : ఆయన సేవలు మరువలేనివి హెలికాప్టర్ ప్రమాదంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డితో పాటు మరణం పొందిన ఐఏఎస్ అధికారి సుబ్రహ్మణ్యంకు ఇంటర్నేషనల్ దళిత్ జర్నలిస్ట్ నెట్వర్క్ ఘన నివాళి అర్పించారు. మంగళ వారం కడప కలెక్టరేట్ మార్గంలో రాజీవ్ పార్క్ సమీపనా వున్న ఐఏఎస్ అధికారి సుబ్రమణ్యం విగ్రహానికి ఐడిజెఎస్ కడప జిల్లా శాఖ వారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు, ఉమ్మడి రాష్ట్రంలో కలెక్టర్ గా కార్యదర్శిగా ఆయన చేసిన సేవలను గుర్తుకు తీసుకువచ్చారు, పేదల పాలిటి పెన్నిధిగా సామాజిక సేవే లక్ష్యంగా పనిచేసిన ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు, ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు భవనాసి శివప్రసాద్, లోకేష్, చంద్ర ఓబులయ్య, ఐరగయ్య, న్యాయవాది శ్రీనివాసులు, గిరిజన అభివృద్ధి సంఘం నాయకులు సుధాకర్, శ్రావణ్, డాక్టర్ సిద్దు, వీరేష్ పాల్గొన్నారు.

## వైసీపీ హయంలో శంకుస్థాపన పూర్తి అయింది

**కూటమి ప్రభుత్వం ప్రారంభోత్సవం**
**ఇప్పుడు టెక్నో డోమ్ లోకేష్ ప్రారంభం**
**గతంలో జగన్మోహన్ రెడ్డి చాలావరకు పూర్తి చేశాడు**
**కొప్పర్తిలో మేలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే**
**కమలాపురం వైసిపి ఇన్చార్జి నరేన్ రామానుజుల రెడ్డి..**




కమలాపురం మేజర్‌న్యూస్ : యువగలం పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు మయ్యాయని ఖండించిన కమలాపురం వైసిపి నియోజ కవర్గ ఇన్చార్జ్ పోచం రెడ్డి నరేన్ రామానుజుల రెడ్డి, కమలాపురం వైసిపి కార్యాల యంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోసపూ రితముతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెల కాలంలో కొప్పర్తికి తెచ్చిన కంపెనీ ఒక్కటైనా ఉన్నాయా అన్నారు, మంగళవారం లోకేష్ ప్రారంభించే కంపెనీలు వైసిపి హయాంలో శంఖుస్థాపన చేసి పూర్తయిన వాటికి నిస్సిగ్గుగా ప్రారంభోత్సవం చేయడం గొప్పతనమా అని అన్నారు, కొప్పర్తిలో అంతా తామే చేసినట్లుగా రంగులు దిద్దుకోవడం సిగ్గుచేటని పాలకులు కొప్పర్తి ఇండస్ట్రియల్ ను విస్మరించారనడం బాధాకరం అన్నారు, 2006 లో కొప్పర్తి ఇండస్ట్రియల్ ఎస్టేట్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏర్పడిందిని, జిల్లా అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఇండస్ట్రియల్ హబ్ కొప్పర్తిలో ఏర్పాటు చేశారు అని అయితే రాజశేఖర్ రెడ్డి తర్వాత కిరణ్ కుమార్ రెడ్డి, చంద్రబాబు నాయుడు హయాంలో కొప్పర్తికి ఒక కంపెనీ రాలేదని అన్నారు, 2009 నుంచి 2024 వరకు జగన్మోహన్ రెడ్డి కొప్పర్తికి ఎంతో డెవలప్ చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది, ఇప్పుడు మంత్రి లోకేష్ ప్రారంభించే టెక్నో డోమ్ ఆరోజు జగ న్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేసినవేనని 145 కోట్లతో బ్రహ్మంసాగర్ నుంచి కొప్పర్తికి నీళ్లకు టెండర్లు పిలిచి చాలావరకు పని కూడా పూర్తయయిని కొప్పర్తిలో కూటమి ప్రభుత్వం చేసింది ఏమీ లేదు గత వైసిపి ప్రభుత్వ హ యాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు, కూటమి ప్రభుత్వం కొప్పర్తిలో చేసిన గొప్ప కార్యం ఏమీ లేదు, జిల్లాకు నష్టం కూర్చేలా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనీ సెంటర్ ను విజయవాడకు తరలించే ప్రయత్నం చేశారని, ఇటువంటి అన్యాయం చేయాలంటూ కూటమి ప్రభుత్వం పూనుకుంటే జిల్లా పరిషత్ లో తీర్మానం చేసి జిల్లా వైసిపి నాయకులు అడ్డుకున్నాం అన్నారు, లోకేష్ శాఖలో ఉన్న తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తామని చెప్పి 20 లక్షల మందికి కోత పెట్టిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు, యువగళం పాదయాత్రలో కడప జిల్లాకు వచ్చినప్పుడు కమలాపురం నియోజ కవర్గంలోని చెన్నూరులో బహిరంగ సభలో చెప్పిన ఉద్యోగ కల్పన, ఉద్యోగ భద్రత హామీ ఏమైందని ప్రశ్నించారు, ప్రతిదీ ప్రజలు గమనిస్తున్నారు కూటమి చేస్తున్న ప్రజలకు మోసం సమాధానం చెప్పాల్సిందే అని ప్రశ్నించారు,

# ఘనంగా దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు బస్టాండ్ ఆవరణంలో గల వైస్సార్ విగ్రహం వద్ద అయన వర్ధంతి వేడుకలను మాజీ ఎమ్మెల్యే క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఎస్. రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలను తీర్చి, సంక్షేమమే రెండు కళ్ళుగా పాలించి, ప్రజల కోసమే, ప్రగతి కోసమే బ్రతికిన నాయకుడు వైస్సార్ అన్నారు.ఎంత మంది నాయకులు వచ్చి వెళ్లినా వైఎస్సార్ లేని లోటు ఎప్పటికీ తీర్చలేనిదన్నారు. ఆ మహనీయుడి గుండె ఆగిన రోజున ఆ వార్త విని కొన్ని వందల మంది ప్రజల గుండెలు ఆగాయని. భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో ఎప్పటికి చిరస్థాయిగా జీవించే ఉంటారన్నారు. ఏపీలోనే కాకుండా ప్రతి రాష్ట్రం ఈ రోజు ఆయన విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పిస్తోన్నారన్నారు.ముఖ్యంగా 108,104 లాంటి సౌకర్యాలు మన రాష్ట్రములో తప్ప భారత దేశంలో ఎక్కడ లేవని అన్నారు.1984లో తెలుగుగంగ ప్రాజెక్టును రామారావు ప్రారంభించి పూర్తి కాకముందే ఆయన మరణించడం ఆయన మరణానంతరం తర్వాత వచ్చిన రాజశేఖర్ రెడ్డి ఎస్ ఆర్ 1, ఎస్ ఆర్ 2, బ్రహ్మంసాగర్ మరియు జలయజ్ఞం పేరుతో గండికోటకు 26 టీఎంసీల నీటి నిలువతో పాటు ప్రతి ప్రాజెక్టును పూర్తి చేసిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డికి దక్కింది అన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్న ఆలోచనతో ఇందిరమ్మ కాలనీని రాజశేఖర్ రెడ్డి నిర్మించారన్నారు. అలాగే తండ్రి స్ఫూర్తితో జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత జగనన్న కాలనీ అనే పేరుతో మైదుకూరు పట్టణ ప్రాంతంలో 2,500 గృహాలు నిర్మించి పేదలకు పంచిపెట్టారన్నారు. ఆ ఘనత ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డిదే నన్నారు. 2004కు ముందు కడప జిల్లాలో ఒక ఇంజనీరింగ్ కాలేజీ ఉండేదని ఒకే కాలేజి తో ఇంజనీరింగ్ చదవాలంటే ఇబ్బంది పడేవారని 2004నుండి వైస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 12 కాలేజీలు ఏర్పాటు చేయడంతో ఇతర రాష్ట్రాల్లో కాకుండా ఇతర దేశాలలో కూడా మన రాష్ట్రం వెళ్లి పని చేస్తున్నారంటే రాజశేఖర్ రెడ్డి పుణ్యమే అన్నారు. ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి లక్షల మంది ప్రాణాలను కాపాడిన ఆయనను 16 సంవత్సరములే కాకుండా ఇంకా 16 సంవత్సరములైనా కూడా తెలుగు ప్రజలు తలుచుకుంటూ ఉంటారని అన్నారు. మన దేశంలోనే కాకుండా ఆస్ట్రేలియాలో జర్మనీలో అమెరికాలో ఆయన వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షుడు కేసి లింగన్న, చాపల షరీఫ్, మూల భరత్ రెడ్డి, గుడిపాడు బాబు, చాపాడు మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, పల్లెపోతుల కిరణ్మయి, టిఓపల్లి రవి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## రామాపురం క్షేత్రంలో ఉత్తర ద్వారం దర్శనం

### ఆలయం నిర్వాహకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ



**కమలాపురం మేజర్‌న్యూస్ :** నిత్య కల్యాణ దేవత మూర్తులుగ వెలుగుందుతున్న మండలంలోని శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో బుధవారం పరివర్తన ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వారం దర్శనం కల్పించనున్నట్టు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ ఏర్పాట్లు కాశీభట్ల సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో జరుగనున్నాయి. ప్రతి నెల ఏకాదశి రోజున ఉత్తర ద్వారం ద్వారా శ్రీ మహాలక్ష్మి సమేత మోక్షనారాయణ స్వామి, శ్రీ వల్లి దేవసేన సమేత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకుంటే మహా పుణ్యఫలం కలుగుతుందని భక్తులు విశ్వసిస్తున్నారు ఈ సందర్భంగా ఆలయంలోలి ఉదయం ప్రధాన దేవతా విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కళ్యాణ మహోత్సవంలి నిర్వహించనున్నారు. సాయంత్రం గరుడవాహనంపై మోక్షనారాయణ స్వామి మాడ వీధుల్లో విహరించనున్నాడు. కావున భక్తులందరూ పాల్గొని మోక్ష నారాయుని దివ్యదర్శనం పొందాలని కోరారు.

## మంత్రి నారా లోకేష్ గారికి సాదర వీడ్కోలు



కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ : కడప జిల్లా పర్యటన ముగించుకొని మంత్రి నారా లోకేష్ కడప విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానం లో మంగళ వారం రాత్రి 7.40 గం.లకు తిరుగు ప్రయాణం అయ్యారు ఈ సందర్భంగా మంత్రికి జిల్లా నేతలు సాదర వీడ్కోలు పలికారు. రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జీ.భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, కడప, కమలాపురం శాసన సభ్యులు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, నాయకులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి, జమ్మలమడుగు భూపేష్ రెడ్డి, కడప పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్, కడప, జమ్మలమడుగు ఆర్డీవో లు జాన్ ఎర్విన్, సాయిశ్రీ, ప్రజా ప్రతినిధులు సాదర వీడ్కోలు పలికారు.

## ఖుషి ఖుషి గా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### జన్మదిన వేడుకల్లో భారీగా పాల్గొన్న అభిమానులు



**బ్రహ్మంగారి మఠం మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేనా పార్టీ అధినేత, సినిమా హీరో కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఖుషి ఖుషి గా ఘనంగా నిర్వహించారు. పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భముగా బ్రహ్మంగారి మఠం ఐదు రోడ్ల కూడలి నందు కూటమి నాయకులు, అభిమానులు, జానసేనా పార్టీ అభిమానులు, కార్యకర్తలు భారీగా పాల్గొని, భారీ ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసి, భాన సంచా పేల్చి, భారీ కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు, ఈ సందర్భముగా అక్కడికి వచ్చిన అభిమానులు, బాబులకే బాబు కళ్యాణ్ బాబు అంటూ నినాదాలు చేస్తూ కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బ్రహ్మంగారి మఠం మండల టిడిపి అద్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సహకార బ్యాంకు చైర్మన్ సాంబ శివారెడ్డి, మండల టిడిపి నాయకులు కానాల మల్లిఖార్జున రెడ్డి, అంబిశెట్టి వెంకట సుబ్బయ్య రాయల్ దరిమిశెట్టి మురళీకృష్ణ రాయల్, కొక్కు రవి రాయల్ దరిమి శెట్టి నారాయణ రాయల్, దర్మిశెట్టి శేఖర్ రాయల్, దర్మిశెట్టి రాజేష్ రాయల్, కోనేటి వీర నాగరాజు రాయల్, కొక్కు శ్రీ సాయి రాయల్, పాడి స్వామి రాయల్, పత్తి సురేష్ ,రామాంజినేయులు, సందీప్, సురేష్, బ్రహ్మం,మల్లేపల్లె రమణయ్య,శ్రీరాం ఉదయ్ కిరణ్ రాయల్, దర్మిశెట్టి శ్రీనివాస్ రాయల్, కొక్కు సునీల్ రాయల్, శ్రీరామ్ భరద్వాజ రాయల్, కొక్కు సురేష్ రాయల్, ఆకుల చరణ్ రాయల్ పసుపులేటి వెంకటసుబ్బయ్య, పసుపులేటి సుధాకర్

## గుండె పోటుతో యువకుడు మృతి



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారిమఠం ఐదు రోడ్ల కూడలి నందు పెద్దోళ్ల మహేంద్ర (32)గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. వివరాలేకెలితే మృతి చెందిన మహేంద్ర ది అట్లూరు మండలం తంబల్ల గొండి గ్రామ నివాసి అయిన బ్రహ్మంగారి మఠం నరసన్న పల్లె గ్రామంలో వివాహం చేసుకొన్నాడు. మంగ్లవారం తంబళ్ల గొండి నుండి అత్త గారి ఊరుకి వచ్చి, పని నిమిత్తం ఐదు రోడ్ల కూడలికి వచ్చి తిరిగి అత్తగారి ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా సాయంత్రం గుండె పోటు రావడంతో అక్కడిక్కడే మరణించడం జరిగింది. మృతుడు మహేంద్ర కు భార్య ఝాన్సీ (25), ముగ్గురు కుమార్తెలు కలరు. ప్రస్తుతం భార్య గర్భిణీతో ఉంది. ఈ ఘటన తో కుటుంబ పెద్దదిక్కును కోల్పోవడంతో ఇరు కుటుంబాల లో విషాదం ఛాయలు నెలకొన్నాయి.

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

### వైయస్సార్సీపి ఇంచార్జ్ పోచం రెడ్డి నరేన్ రామానుజన్ రెడ్డి



**కమలాపురం మేజర్‌న్యూస్ :** దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కమలాపురం పార్టీ ఆఫీస్ వద్ద వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన వైయస్సార్ సిపి ఇన్ చార్జ్ నరేన్ రామాంజుల రెడ్డి. ముందుగా అనాథ ఆశ్రమం నందు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎన్సి పుల్లారెడ్డి పివి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అనాథ ఆశ్రమం నందు విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసిన పోచం రెడ్డి నరేన్ రామానుజన్ రెడ్డి తెలుగు వారి ఆత్మ బంధువు వైయస్ రాజశేఖర్ రెడ్డి. ఆయన వర్ధంతిని తెలుగు వారు ఎక్కడున్నా ఘనంగా జరుపుకుంటారు. కారణజన్ముడు, మాట తప్పని మడమ తిప్పని వ్యక్తి రాజశేఖర్ రెడ్డి.భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజల హృదయాలలో చిరస్మరణీయుడు వైయస్సార్..రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలకు నాంది పలికింది వైయస్ రాజశేఖర్ రెడ్డి. ఆరోగ్యశ్రీ, 108, ఫీజ్ రీయంబర్స్ మెంట్, రిజర్వేషన్స్, నదుల అనుసంధానం, జలయజ్ఞం లాంటి భారత దేశంలో కనివిని ఎరుగని రీతిలో ఆంధ్ర రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైయస్సార్ ది. వైయస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మిగతా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పుడు అమలు పరుస్తున్నాయి.పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే పథకాలను రూపకల్పన చేసిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోసం చేశారు. న్యాయం చేయండి మహాప్రభో

### హస్సానయ్యా కుటుంబీకుల వేడుకోలు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** మోసం చేశారు.న్యాయం చేయండి సారూ అంటూ పోరుమామిళ్ల మండలం టేకూరుపేట గ్రామానికి చెందిన పేద రైతు జిల్లా కలెక్టర్ ను, ఉన్నతాధికారులను వేడుకుంటున్నాడు. సర్వే నెంబర్ 666లో 98 సెంట్లు,సర్వే నెంబర్ 673-1లో 2.17 ఎకరాల భూమి టేకూరు పేటలో మాకు 1954 సంవత్సరం నుంచి వంశ పారంపర్యంగా వస్తోందన్ని, దాయాదులతో కలిసి ఉమ్మడిగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని ఆ గ్రామానికి చెందిన ఇసుకల హస్సానయ్య చెబుతున్నారు. తన దాయాది అయిన ఇసుకల నతానియేల్ తమకు తెలియకుండా మొత్తం భూమి 3.15 ఎకరాలు ఆన్ లైన్ చేయించుకొని, చదువురాని తెలియని నాకు తెలివిగా మోసం చేయడం జరిగిందని మంగళవారం విలేకరుల సమావేశంలో హస్సానయ్య ఆవేదన వ్యక్తం చేశారు. నిదానంగా విషయం తెలుసుకొన్న మేము అందరమూ కలిసి నతానియల్ ను నిలదీయగా ఏమీ లేదులే అన్ని విషయాలు మాట్లాడుకొని అందరమూ సమానంగా తీసుకుందాము అని చెప్పి తెలివిగా కాలయాపన చేస్తూ వచ్చాడు అన్నారు. ఈ విషయం మీద పలుమార్లు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి మా బాధను తహసీల్దార్, ఆర్ఐ, విఆర్ఓ కు చెప్పుకున్నామని, అర్జీలు ఇచ్చుకున్నామని అయినా మాకు న్యాయం జరగడం లేదని రోదిస్తూ బాధను వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో వాళ్లు నన్ను ఏమి చేస్తారులే, వాళ్ళతో ఏమి అవుతుందిలే అని మొత్తం భూమిని నతానియల్ తన భార్య పేరుమీద 2025 ఆగస్ట్ 26 న రిజిస్టర్ చేయుంచుకున్నాడని వాపోతున్నాడు. ఈ రిజిస్ట్రేషన్ ను రద్దు చేసి మా భూమి మాకు వచ్చేలా చేయాలని, అందరికీ సమంగా పంచి ఇచ్చి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, తహసీల్దార్ ను కోరుతున్నారు. చదువురాని మా బీద మొరను ఆలకించి తగు న్యాయం చేస్తారని విన్నవించుకున్నట్లు తెలిపారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జనసేనపార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా మంగళవారం స్థానిక నెహ్రూరోడ్డులోని తెలుగుదేశం కార్యాలయంలో బలిజ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, జనసేన నాయకులు సుంకర మురళి, బలిజ సంఘం నాయకులు ఘంటశాల వెంకటేశ్వర్లు, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

**పండ్లు పంపిణీ**

జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భవతులు, ఎమర్జెన్సీ వార్డులలో ఉన్నటువంటి పేషెంట్లకు బెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్ అటెండరెంటే డాక్టర్ రూపానంద్, డాక్టర్ జీవి సుదర్శన్ రెడ్డి,కాపు సంఘం జిల్లా కార్యదర్శి అల్లం చంద్రశేఖర్, వీర మహిళ సంధ్య, జనసేన పార్టీ సభ్యులు దేవానంద్ బల్లాని కేశవ, భాస్కర్ రెడ్డి, రమణయ్య, రవిశంకర్ రెడ్డి, భాస్కర్, మహబూబ్ భాష, సంజీవ్, హరి, కృష్ణ రాయల్, తదితరులు పాల్గొన్నారు.

**వికాస్ విహార్‌లో అన్నదానం**

స్థానిక శ్రీనివాస్ నగర్ లోని జనసేన పార్టీ ఆఫీసులో మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పిఓసి శివ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా కేక్ కటింగ్ కార్యక్రమం, అనంతరం మానసిక దివ్యాంగులు స్కూల్ వికాస్ విహార్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పిఓసి పత్తి శివ



కళ్యాణ్ రెడ్డి, ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త రామాజీ ప్రసాద్, చిరంజీవి యువత అధ్యక్షుడు రామారావు, జనసేన నాయకులు మంచాల సంజీవ్, సుంకర మురళి, మంచి శివ, అశోక్, షోయబ్, లక్ష్మణ్ సింగ్, అయేషా, నాగ ముని, మధు , కేశవ, రాము, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు ఆకలి తీర్చే స్ఫూర్తి ప్రదాత పవన్ కళ్యాణ్



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కడప జనసేన పార్టీ నాయకులు తుంగా రమణయ్య ఆధ్వర్యంలో రిమ్స్ లో పేషంట్స్ వారి తాలూకు బంధువులకు, అభాగ్యులకు, అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు. దాదాపు 600 మందికి ఆకలి తీర్చడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశయాలను ముందుకు తీసుకెళుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వంలో తనదైన శైలి లో తనకు కేటాయించిన శాఖలకు న్యాయం చేస్తూ ఆ శాఖలకు సంబంధించినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను విజయపథంలో తీసుకెళుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నటువంటి మహోన్నత వ్యక్తి పవన్ కళ్యాణ్ ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన పుట్టినరోజు సందర్భంగా నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు ఆయన ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజా సంక్షేమంలో ప్రజాసేవలో మరిన్ని ఉన్నంత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు రంజిత్ కుమార్, ఉంగరాల విజయ్, పోలదాసు నాగరాజు, తిరుమల శెట్టి సిద్ధార్థ, అతికారి నాగేంద్ర, సాయి కృష్ణ ఆచారి, తుంగా శ్రీను తదితరులు పాల్గొన్నారు

# మరపురాని మహానేత వైయస్సార్

## అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డి

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత, పేదల పెన్నిధి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి16 వ వర్ధంతి సందర్భంగా, బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి ఆయన కార్యాలయం వద్ద వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పోరుమామిళ్ల ప్రధాన రహదారిలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి,అనంతరం ర్యాలీగా వెళ్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రజలు విరివిగా పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం నల్లేరు విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల మధ్య లేకపోయినా వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. పేదవాడి ఆకలి తీర్చడమే తన కర్తవ్యంగా భావించి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహా నేత అని కొనియాడారు. 108 ,104 అత్యవసర సేవలు, రైతుల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, కిలో రెండు రూపాయలకు బియ్యం వంటి విప్లవాత్మక పథకాలతో



సామాన్యుడి జీవనోపాధికి అండగా నిలిచాయి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహానేత వైఎస్ఆర్‌కు ఘన నివాళులు



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** చెన్నూరులో మహానేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమం వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల వైయస్ఆర్‌సీపీ నాయకులు స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయం వద్ద ఉన్న మహానేత వైఎస్అర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ,ఉచిత విద్యుత్, జలయజ్ఞం,ఫీజు రీంబర్స్మెంట్ వంటి ఇలా ఎన్నో పథకాలతో,బడి ఈడు పిల్లల నుండి పండు ముసలివారి వరకు సంక్షేమ సారధిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడు ఆ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన భౌతికంగా మనకు దూరం ఉన్నా ఆయన ప్రవేశ పెట్టిన పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరి చిరునవ్వులో ఎప్పటికి కలకాలం నిలిచి ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జీ.ఎన్ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, ఉపాధ్యక్షులు అర్ ఎస్ అర్ చిన్నా,సొంట్టం నారాయణరెడ్డి, తుంగ చంద్ర యాదవ్,దుంప నాగిరెడ్డి,దేవగుడి భాస్కర్ రెడ్డి, పాత కుంట కార్తిక్ రెడ్డి,టీ.ఎన్ చంద్రా రెడ్డి,నిరంజన్ రెడ్డి,అన్వర్ బాషా,ఎంపిటిసి చంద్ర,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికంగా యూరియా వాడితే అనర్థమే

## జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు బి.చంద్రనాయక్



**చెన్నూరు మేజర్‌న్యూస్:** పంటల సాగులో అధికంగా యూరియా వాడితే అనర్థమే అని జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు బి.చంద్ర నాయక్ అన్నారు. మండలంలోని ముండ్లపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. రైతులు సిఫారసు మేరకు మాత్రమే యూరియా వాడాలని అధిక మోతాదు యూరియా ఎరువులను వాడితే చీడపీడల ఉధృతి అధికమై సాగు ఖర్చు పెరిగి రైతులు నష్టపోతారని తెలిపారు. కాంప్లెక్స్ ఎరువులు పైపాటుగా వాడరాదని దీనివలన భూ కాలుష్యం ఎక్కువై నేల పంట సాగుకు అనుకూలంగా ఉండదని తెలిపారు. జీలుగ జనుము వంటి పచ్చి రొట్టె ఎరువులు వేసుకుని రసాయన ఎరువులు సిఫారసు చేసిన దానికంటే 25% తగ్గించవచ్చన్నారు. జింక్ సల్ఫేట్ జిప్సం,రసాయనిక మందులు సబ్సిడీ పై అందజేస్తామని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి,విస్తరణ అధికారి పావని,గ్రామ వ్యవసాయ సహాయకురాలు నాగేశ్వరి రైతులు పాల్గొన్నారు.

# గేట్, ఐఇఎస్ పరిక్షలపై అవగాహన

**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు అత్యంత ప్రసిద్ధమైన గేట్, ఐఇఎస్ (భారతీయ ఇంజనీరింగ్ సర్వీస్)పరిక్షలు ముఖ్యమైనవి. ఈ పరిక్షలపైన ట్రిపుల్ ఐటీ ఉన్నత విద్య, పోటీ పరిక్షల విభాగం అధికారి డా.కోనప్ప ఆధ్వర్యంలో హైదరాబాద్ కి చెందిన ప్రముఖ ఏస్ ఇంజనీరింగ్ అకాడమీ చే అవగాహన సదస్సు నిర్వహించారు. దాదాపు 1200 మంది విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా పాల్గొని మాట్లాడుతూ అకాడమిక్ పరిజ్ఞానం, వాస్తవ ప్రపంచ పోటీ తయారి మధ్య అంతర్యాన్ని తగ్గించడంలో ఈ సదస్సు ద్వారా ఎంతో ఉపయోగకరమన్నారు. ప్రతి విద్యార్థి తమ భవిష్యత్ కెరీర్ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఏస్ ఇంజనీరింగ్ విద్యావేత్త మణిమోహన్ త్రినాథ్, పరిక్షల విధి విధానాలను, సందేహాలను నివృత్తం చేశారు. అలాగే వివిధ ఉపాధి అవకాశాలు పొందే ప్రధాన మార్గాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, ట్రిపుల్ ఐటీ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌ను కలిసిన జనసేన నేత సుంకర

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ :** కడప జిల్లా కమలాపురం నియోజకవర్గ పర్యటనలో భాగంగా కడపకు వచ్చిన తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మానవ వనరులు, విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్, కడప అసెంబ్లీ ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్ కలిసి ఆత్మీయ ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వయంగా లోకేష్ గారే సుంకర శ్రీనివాస్ గారికి శాలువా కప్పి సన్మానించడం, అక్కడి వాతావరణాన్ని మరింత ఆత్మీయంగా మార్చింది. ఈ సందర్భంగా ఇరువురు నేతలు పరస్పరం ఆత్మీయంగా పలకరించుకుని, కడప జిల్లా ప్రజల సమస్యలు, అభివృద్ధి ప్రాధాన్యతలు, కూటమి ధర్మం మరియు భవిష్యత్తు ప్రణాళికలు వంటి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు..

